teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 395 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 8 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## టీచర్ల ప్రమోషన్ల, ట్రాన్స్‌ఫర్లకు విడుదలకానున్న షెడ్యూల్

**పదోన్నతులకు పచ్చ జెండా ఊపడమే ఆలస్యం**

**ఒకట్రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలకావచ్చని శాఖా వర్గాల వెల్లడి**

హైదరాబాద్, జూన్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో టీచర్ల ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లకు సంబంధించిన షెడ్యూల్ నేడో, రేపో విడుదల అయ్యే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం విద్యాశాఖ బాధ్యతలు చూసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పదోన్నతులకు పచ్చ జెండా ఊపడమే ఆలస్యంగా మారింది. ఈ ప్రక్రియ పూర్తి అయితే 10,449 మందికి ఎస్ఏలుగా, 778 మంది

మిగతా 2 లో





## హైదరాబాద్ సిటీ ప్రజలకు టీజీఎస్ఆర్టీసీ తీపికబురు

**ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ బస్ పాస్ ధరను తగ్గించిన టీజీఎస్ఆర్టీసీ**

**హైదరాబాద్ సిటీ ప్రజలకు టీజీఎస్ఆర్టీసీ తీపికబురు చెప్పింది. ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో లగ్జరీ బస్ పాస్ ధరను భారీగా తగ్గించింది. రూ.2530 బస్సు పాసు ధరను రూ.1900కే అందించనుంది. తగ్గిన ధరతో ప్రయాణికులకు రూ.630 భారం తగ్గినట్లు అవుతుంది.**

హైదరాబాద్, జూన్ 07 (తీన్మార్ న్యూస్) ఈ బస్ పాస్‌తో ఈ మెట్రో ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సులలో ప్రయాణించే వెసులుబాటును టీజీఎస్ఆర్టీసీ కల్పించనుంది. అయితే ఈ బస్సు పాస్ ఎయిర్ పోర్టు రూట్‌లో నడిచే పుష్పక్ ఏసీ బస్సుల్లో చెల్లదని క్లారిటీ ఇచ్చింది. హైదరాబాద్ పరిధిలోని ఆర్టీసీ బస్సు పాస్ కేంద్రాలలో వీటిని జారీ చేయనున్నారు. మెట్రో ధరల కంటే ఏసీ బస్సుల ధరలు అధికంగా ఉండటంతో ప్రయాణికులు వీటిలో ట్రావెల్ చేయడానికి జంకుతున్నారు. టీజీఎస్ఆర్టీసీ తాజా నిర్ణయంతో ప్రయాణికులకు కాస్త ఉపశమనం లభించినట్లయింది.

# అందరి చూపు పల్లె రాజకీయాల వైపు

## త్వరలోనే సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్

**విశ్వసనీయ వర్గాల వెల్లడి**

**సిట్టింగ్ సర్పంచులతో పాటు సమాయత్నం అవుతున్న కొత్తవారూ**

**అప్పు చేయడానికి, ఆస్తులు అమ్మడానికి సిద్ధమవుతున్న ఆశావాహులు**




తెలంగాణ బ్యూరో, జూన్ 07 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎలక్షన్లు ముగియడంతో ప్రభుత్వం త్వరలోనే సర్పంచ్ ఎలక్షన్లకు నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు అందరి కండ్లు పల్లె రాజకీయాలపై పడ్డాయి. ఇన్నాళ్లూ ఆయా పార్టీల్లో ఎమ్మెల్యేలు, ఎంపీ అభ్యర్థుల కోసం కష్టపడ్డ గ్రామ లీడర్లు సర్పంచ్‌గా గెలవాలని ఆరాటపడుతున్నారు. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదేండ్లకోసారి రిజర్వేషన్లు మార్చాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ సర్పంచులతో

మిగతా 2 లో



## వీఆర్వోలను తిరిగి రెవెన్యూకే తీసుకువాలి

**వీఆర్వోలు లేని కారణంగా నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు**

**తహశీల్దార్లను పూర్వపు జిల్లాలకు బదిలీ చేయాలి**

**రెవెన్యూ మంత్రికి వినతి అందజేసిన ట్రెసా బృందం**

**రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహశీల్దార్లను, నాయబ్ తహశీల్దార్లను తిరిగి పూర్వపు జిల్లాలకు స్థానాలకు బదిలీ చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) బృందం శుక్రవారం కోరింది. ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రికి వినతి పత్రం సమర్పించారు.**

హైదరాబాద్, జూన్ 07 (తీన్మార్ న్యూస్): గత కొన్ని సంవత్సరాలుగా సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే తహశీల్దార్లను వారి పూర్వపు జిల్లాలకు, స్థానాలకు బదిలీ చేసే అనవాయితీ ఉన్నదని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఇది వరకే సీసీఎల్ఏ దృష్టికి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా బదిలీ చేసిన తహశీల్దార్లను, నాయబ్ తహశీల్దార్లను తిరిగి పూర్వపు జిల్లాలకు బదిలీ

మిగతా 2 లో

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నదే గెలుపు

**చివరి వరకు టఫ్ ఫైట్ ఇచ్చిన రాకేష్ రెడ్డి**

**రాకేష్ రెడ్డి ఎలిమినేషన్ తో మల్లన్నను వరించిన విజయం**



తెలంగాణ బ్యూరో, జూన్ 07 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన నరాలు తెగే ఉత్కంఠకు తెరపడింది. గత రెండు రోజులుగా సాగుతోన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియ ఎట్టకేలకు శుక్రవారం రాత్రి ముగిసింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) విజయం

మిగతా 2 లో



## పరిపాలనాపరమైనకై సచివాలయం బాట పట్టనున్న సీఎం

**ఎన్నికల కోడ్ అమలు కారణంగా పరిపాలన అంశాలకు దూరం**

**నేటి నుండి పెండింగ్ అంశాలపై దృష్టి సారించాలని భావిస్తున్న రేవంత్**

తెలంగాణ బ్యూరో, జూన్ 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇక నుండి రోజు సచివాలయానికి రాన్నున్నారు. గత రెండు నెలలుగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో సచివాలయానికి దూరంగా ఉన్నారు సీఎం రేవంత్. మార్చి 16 నుండి జూన్ 6 వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంది. దీంతో సీఎం పరిపాలనాపరమైన అంశాలకు దూరంగా ఉన్నారు. సమీక్షలు, సమావేశాలు నిర్వహించడానికి, అధికారులను

మిగతా 2 లో

# తెరపైకి కేటీఆర్ రాజీనామా అంశం

**వరుస ఓటములతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఒత్తిడి**

**రాజీనామా చేయాలంటూ సోషల్ మీడియా వేదికగా కార్యకర్తల పోస్టులు**

**బీఆర్ఎస్ పార్టీ వరుస ఓటములతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజీనామాకు ఒత్తిడి పెరుగుతోంది. సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు వరుస పోస్టులు పెడుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నైతిక బాధ్యత వహిస్తూ ఆ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.**



హైదరాబాద్, జూన్ 07 (తీన్మార్ న్యూస్): వరుసగా పార్టీ ఓడిపోతున్నా కనీసం రివ్యూలు లేవని, ఇకపై కూడా ఇలానే ఉంటామంటే భవిష్యత్‌లో మరింత నష్టం వాటిల్లుతుందని వారంతా ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**కేటీఆర్ రాజీనామా చెయ్**

గులాబీ పార్టీకి ప్రస్తుతం రాష్ట్రంలో గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో అన్నీ ఎదురుదెబ్బలే. పదేళ్లు రాష్ట్రాన్ని విజయవంతంగా పరిపాలించిన అనుభవం పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఒక్క అభ్యర్థిని కూడా గెలుపు తీరాలకు చేర్చలేకపోయింది. గతంలో ఆ పార్టీ చేసిన తప్పిదాలే ఇప్పుడు వెంటాడుతున్నాయని టాక్ వినిపిస్తోంది. ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు, పార్లమెంట్ ఎన్నికల్లో జీరో(0) సీట్లు రావడానికి కారణమని నెట్టింట

మిగతా 2 లో



## ముంపుకు గురైన గ్రామాలను గుర్తించి చర్యలు చేపట్టాలి

**వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**

ములుగు, జూన్ 07 (తీన్మార్ న్యూస్): వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఈ ఏడాది

మిగతా 2 లో

## ఆరు నెలల కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత

**ప్రత్యామ్నాయంగా బీజేపీనే చూస్తున్న తెలంగాణ ప్రజలు**

**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లతో పవర్‌లోకి వస్తాం**

**ధీమా వ్యక్తం చేసిన బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి**



హైదరాబాద్, జూన్ 07 (తీన్మార్ న్యూస్ ): ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ తెలంగాణలో ఉనికి కోల్పోయిందని, ఆ పార్టీ పని ఖతమైందని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ 17 లోక్ సభ స్థానాల్లో పోటీ చేసి ఒక్కటి కూడా గెలుచుకోలేక పోయింది. 15 చోట్ల మూడో స్థానానికే

మిగతా 2 లో

## ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కోరిన మోదీ

**రాష్ట్రపతికి సమర్పించిన మద్దతిస్తున్న ఎంపీల జాబితా**

**ఎన్డీఏ నాయకుడిగా ఎన్నికైన నరేంద్రమోదీ**

న్యూ ఢిల్లీ, జూన్ 07 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ఉదయం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నికైన నరేంద్రమోదీ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తనను ఆహ్వానించాలని

మిగతా 2 లో





## పునః ప్రారంభమైన ప్రజావాణి

**శుక్ర, మంగళ వారాల్లో కొనసాగనున్న కార్యక్రమం**

**ప్రజావాణి ఇన్‌చార్జి జి. చిన్నారెడ్డి వెల్లడి**

హైదరాబాద్, జూన్ 07 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం శుక్రవారం తిరిగి పునః ప్రారంభమైంది. ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఎప్పటిలాగే ప్రతి శుక్ర, మంగళ వారాల్లో ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజావాణి నిర్వహణ కోసం ఎదురుచూస్తున్న ప్రజలు శుక్రవారం ప్రజాభవన్‌కు

మిగతా 2 లో



## లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఎంపీలంతా విద్యావంతులే

**121 మంది నిరక్షరాస్యులు నామినేషన్‌లు చేయగా వరించని విజయం**

**అసోషియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిలో స్పష్టం**

న్యూ ఢిల్లీ, జూన్ 07 (తీన్మార్ న్యూస్): ఈ లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఎంపీలంతా విద్యావంతులేనని అసోషియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక స్పష్టం చేసింది. ఈ 18వ లోక్‌సభలో ఒక్క చదువురాని ఎంపీ కూడా లేరని తెలిపింది. ఈ ఎన్నికల కోసం మొత్తం 121 మంది నిరక్షరాస్యులు నామినేషన్‌లు దాఖలు చేయగా వారిలో ఒక్కరూ కూడా ఎంపీగా విజయం సాధించలేకపోయారని వెల్లడించింది. ఏడీఆర్

మిగతా 2 లో

# వీఆర్వోలను తిరిగి రెవెన్యూకే తీసుకువాలి

మొదటి పేజీ తరువాయి

చేయాలని కోరారు. గత ఎన్నికలలో వీఆర్వోలు, వీఆర్ఏలు లేని కారణంగా ఎన్నికల నిర్వహణలో తీవ్ర సిబ్బంది కొరతను ఎదుర్కొన్నట్లు చెప్పారు. వీఆర్ఏల కారుణ్య నియామకాలు, సొంత జిల్లాలకు బదిలీ, వారి కోరిక మేరకు రెవెన్యూ శాఖకు బదిలీ వంటివి చేపట్టాలన్నారు. మిగిలిన వారిని రెవెన్యూ శాఖకు కేటాయింపు వంటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వీఆర్వోలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, వీఆర్వోలను తిరిగి రెవెన్యూ శాఖకి కేటాయించాలని ట్రెసా అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు గోల్కొండ సతీష్ లు మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా బదిలీ అయిన తహశీల్దార్ల బదిలీపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, వీఆర్వో, వీఆర్ఏల సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ట్రెసా కేంద్ర కమిటీ అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కె.నిరంజన్ రావు,నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రమన్ రెడ్డి, కార్యదర్శి వేణు, వి ఆర్ ఓ సంఘం అధ్యక్షులు గోల్కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నదే గెలుపు

మొదటి పేజీ తరువాయి

సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి ఎలిమినేషన్ కావడంతో ఆయన విజయం సాధించారు. రెండో ప్రధాన్యత ఓటులో మల్లన్నకు రాకేశ్ రెడ్డి గట్టి పోటీ ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకోకపోయినా మల్లన్న విజయం సాధించారు. ఇక కౌంటింగ్ ప్రక్రియ ఉత్కంఠగా సాగింది. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మల్లన్నకు చివరి వరకు టఫ్ ఫైట్ ఇచ్చి ఓటమి పాలయ్యారు. ఈ క్రమంలో ఓటమి అనంతరం రాకేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఓటమిని అంగీకరిస్తున్నానని అన్నారు. ఈ ఎన్నికలో సాంకేతికంగా ఓడిపోవచ్చు కానీ నైతికంగా గెలిచానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుండి రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ నుండి బరిలోకి దిగారు. బీజేపీ తరుపున గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలోకి దిగగా, అశోక్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ అశోక్ సార్ ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు. గత నెల 27న ఈ ఎన్నిక జరగగా తాజాగా దీనికి సంబంధించిన ఫలితం వెలువడింది. తీవ్ర ఉత్కంఠలో చివరికి కాంగ్రెస్ క్యాండిడేట్ తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించారు.

# ఆరు నెలల కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత

మొదటి పేజీ తరువాయి

పరిమితమైంది. 8 చోట్ల డిపాజిట్లు కూడా కోల్పోయింది అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ పై నెపం నెడుతున్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తొండాట ఆడింది. అబద్ధాలు, విష ప్రచారాలు చేసినప్పటికీ బీజేపీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. ఉమ్మడి ఏపీలో, గత పదేండ్లలో తెలంగాణలోనూ బీజేపీ సొంతంగా పోటీ చేసి ఇన్ని సీట్లు ఏనాడూ పొందలేదు. ఇది ఆరంభం మాత్రమే. ఇక తెలంగాణలో భవిష్యత్ అంతా బీజేపీదే అని కిషన్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో 8, లోక్ సభ ఎన్నికల్లో 8 సీట్లు గెలవడం సంతోషంగా ఉందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లతో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్‌కు దశా-దిశ లేదని ఇచ్చిన హామీలు ఎలా అమలు చేయాలి? నిధులు ఎక్కడి నుంచి సమకూర్చుకోవాలి? అనే ఆలోచన లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, కాంగ్రెస్ పాలనపై ఆరు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని కిషన్ రెడ్డి అన్నారు. అందుకే జనం బీజేపీని ప్రత్యామ్నాయంగా ఆదరించారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రజాపాలన, ఇందిరమ్మ, సోనియా పాలన అంటూ రేవంత్ ఊకదంపుడు ఉపన్యాలు ఇచ్చారు. హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చారు. కానీ ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ప్రజాస్వామ్య పాలనకు బదులు ప్రజా వ్యతిరేక, మోసపూరిత పాలన వచ్చింది. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ పై వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ నేతలు వేల కోట్ల వసూళ్లకు పాల్పడుతున్నారు అని ఆరోపించారు. తెలంగాణ నుంచి అక్రమంగా దోచుకున్న డబ్బునే దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం తరలించారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన స్థానాల్లో ఇప్పుడు బీజేపీ పుంజుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతం ఓట్లతో 8 స్థానాలు గెలిచిన బీజేపీ లోక్ సభ ఎన్నికల్లో ఏకంగా 35 శాతం ఓట్లతో 8 స్థానాలు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ కు ఓటింగ్ కేవలం ఒక్క శాతమే పెరిగింది. దీన్ని బట్టి భవిష్యత్తులో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని అర్థమవుతున్నది అని పేర్కొన్నారు. అయోధ్య రామమందిరం రాజకీయ పరమైన అంశం కాదని తాము చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆధారంగానే ఎన్నికలకు వెళ్లామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గణనీయమైన ఫలితాలు సాధించింది. బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలవడం, ఎన్డీయే 293 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుండడం సంతోషకరం. 140 కోట్ల జనాభాతో భిన్న సంస్కృతులు, భిన్న భాషలకు నిలయమైన దేశంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం చాలా గొప్ప విషయం. 24 ఏండ్ల తర్వాత ఒడిశాలో తొలిసారి, అరుణాచల్ ప్రదేశ్ లో రెండోసారి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాం. అలాగే ఏపీ, సిక్కింలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నాం అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంలో తనకు అవకాశం దక్కినా, దక్కకపోయినా పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటానన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన ఎంపీలంతా విద్యావంతులే

మొదటి పేజీ తరువాయి

నివేదిక ప్రకారం ఈ లోక్‌సభకు ఎన్నికైన 543 మంది ఎంపీల్లో అత్యధిక మంది ఉన్నత విద్యావంతులే ఉన్నారు. కేవలం ఒక్క ఎంపీ మినహా మిగిలిన అందరూ సంబంధిత ధృవపత్రాలను కలిగి ఉన్నారు. ఆ ఒక్క ఎంపీ దగ్గర మాత్రమే విద్యాసంబంధ ధృవపత్రాలు లేవు. మొత్తం 105 మంది ఎంపీలు, అంటే సుమారుగా 19 శాతం ఎంపీలు 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించి ఉన్నారు. వారిలో కేవలం ఆరుగురు ఎంపీలు మాత్రమే 10వ తరగతి లోపు విద్యను అభ్యసించారు. మరో 34 మంది 10వ తరగతి పాసయ్యారు. ఇంకో 65 మంది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులయ్యారు. 98 గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్స్ ఉన్నారు. సుమారు మూడు శాతం మంది డిప్లొమా చేశారు. 147 మంది గ్రాడ్యుయేషన్, మరో 147 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అదేవిధంగా మొత్తం ఎంపీల్లో 5 శాతం మంది డాక్టరేట్ సాధించిన వాళు ఉన్నారు. ఇక పార్టీల వారీగా చూస్తే బీజేపీకి చెందిన 240 మంది ఎంపీల్లో 64 మంది గ్రాడ్యుయేట్‌లు, 49 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 99 మంది ఎంపీల్లో 24 మంది గ్రాడ్యుయేషన్, 27 మంది పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు.

# ముంపుకు గురైన గ్రామాలను గుర్తించి చర్యలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి తగు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న చెరువులు, కుంటలు పరిశీలించి ఏమైనా మరమ్మతులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే డీఎంఎఫ్ట్ నిధులు మంజూరు చేస్తానని అధికారులకు సూచించారు. కరకట్ట నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. గోదావరి, జంపన్న వాగు ఉధృతి మూలాన గత ఏడాది అనేక గ్రామాల్లో నీరు చేరి ముంపునకు గురైన పరిస్థితి నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముంపునకు గల కారణాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి అని అధికారులకు సూచించారు. మారేడు గుండ చెరువు కట్ట నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. రైతులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందరూ పని చేయాలని అధికారులకు మంత్రి సూచన చేశారు.

# అందరి చూపు పల్లె రాజకీయాల వైపు

మొదటి పేజీ తరువాయి



పాటు కొత్త లీడర్లు కూడా సర్పంచ్ పదవి కోసం రెడీ అవుతున్నారు. ఎన్నికల్లో పైసలతోనే పని ఉండడంతో పోటీదారులు డబ్బుల కోసం పదరానిపాట్లు పడుతున్నారు. ఆస్తులను అమ్మడానికో లేకపోతే తాకట్టుపెట్టి అప్పు తెచ్చుకునేందుకో ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నెలాఖరు లేదంటే వచ్చే నెల మొదట్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్▯ వస్తుందనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో 12,751 గ్రామ పంచాయతీలు ఉండగా, పదేండ్లు బీఆర్ఎస్ హవా నడవడంతో ఇతర పార్టీల నుంచి సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ఎవరూ ముందుకురాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి ఉండడంతో పల్లె రాజకీయాల సీన్ మారింది. గ్రామాల్లోని కొత్త లీడర్లు ఈసారి సర్పంచులుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు సిట్టింగ్ సర్పంచులు కూడా ఇష్టం లేకున్నా మరోసారి బరిలోకి దిగేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల బిల్లులు మంజూరు చేయలేదు. దీంతో వేల మంది సర్పంచులు రూ.లక్షలు వడ్డీలకు తెచ్చి వైకుంఠధామాలు, రైతు వేదికలు, రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. బిల్లుల కోసం ధర్నాలు చేశారు. పలుచోట్ల అప్పుల బాధతో ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అయినా, వాటి బిల్లులు రాకముందే పదవీకాలం ముగిసింది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి పెండింగ్ బిల్లులను రాబట్టుకునేందుకు సిట్టింగులు సమాయత్తం అవుతున్నారు. గ్రామస్థాయిలో ఉండే లీడర్లలో ఎక్కువగా రైతు కుటుంబాల నేపథ్యం ఉన్నవారే ఎక్కువ. దీంతో వీరు సర్పంచ్ ఎలక్షన్లలో డబ్బుల కోసం తమ భూములను అమ్మకానికి పెట్టేందుకు రెడీ అవుతున్నారు. ఒకటి రెండుచోట్లని కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మెజార్టీ గ్రామాల్లో పంట భూములు లేదంటే ప్లాట్లు అమ్మే ఆలోచనలో ఉన్నారు. చేతిలో ఎంతో కొంత డబ్బులున్న మరికొందరు తాతల నుంచి వచ్చిన భూములను తాకట్టుపెట్టి అప్పుల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఎంపీ ఎలక్షన్ల నుంచి మొదలుకుంటే సర్పంచ్ ఎలక్షన్ల వరకు డబ్బు లేనిదే పని కావడం లేదు. దీంతో 600 నుంచి 1000 ఓట్లు ఉండే చిన్నపాటి గ్రామాల్లో సర్పంచ్‌గా పోటీ చేయాలంటే రూ.20 నుంచి 25 లక్షలు 5 నుంచి 7 వేల ఓట్లుండేచోట రూ.50 లక్షలు, 8 వేలకు పైగా ఓట్లుండే పెద్ద గ్రామ పంచాయతీల్లో రూ.కోటి వరకు ఖర్చు తప్పదని గతంలో పోటీ చేసిన సర్పంచ్‌లు చెబుతున్నారు. సర్పంచ్ పదవి కావాలంటే ఈ మాత్రం ఖర్చు పెట్టక తప్పదంటున్నారు. ఈ డబ్బులు ఎక్కడ తీసుకురావాలా అని ఆలోచిస్తున్నారు. మొన్నటివరకు సర్పంచ్‌గా పనిచేసిన. అప్పు తీసుకువచ్చి గ్రామంలో రోడ్లు వేసిన, వైకుంఠధామాలు కట్టిన, కేసీఆర్ ప్రభుత్వం పనుల కోసం నిధులు ఇవ్వకుండా జిల్లా అధికారులను మా మీదకు వదిలింది. వారేమో పనులకు డెడ్‌లైన్లు పెట్టి నోటీసులంటూ వేధించారు. మరోపక్క ఎలక్షన్ల టైంలో జనాలకు పనుల విషయంలో హామీలు ఇవ్వడంతో అక్కడిక్కడ అప్పులు తెచ్చి పనులు చేసిన వారికి రూ. లక్షల్లో పెండింగ్ బిల్లులు రావాలె. మళ్లీ సర్పంచ్ అయితేనే ఎట్లనో వాటిని తెచ్చుకోవచ్చనే ఆశ ఉంది. అందుకే సర్పంచ్ పదవి ఇష్టం లేకున్నా మరోసారి అప్పుచేసి మరీ పోటీ చేయాలని చూస్తున్నారూ.

# పరిపాలనాపరమైనకై సచివాలయం బాట పట్టనున్న సీఎం

మొదటి పేజీ తరువాయి



కలవడానికి అనుమతి లేకపోవడంతో సీఎం తన నివాసం జూబ్లీహిల్స్ నుండే కార్యక్రమాలు నిర్వహించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలను కూడ అక్కడి నుండే నిర్వహించారు సీఎం రేవంత్. అత్యవసర సమావేశాలు, సమీక్షలు ఉంటే కూడా అధికారులకు పలు సూచనలు ఇచ్చారు తప్ప అదేశించడానికి వీలు లేకుండా పోయింది. సచివాలయానికి వచ్చిన తరువాత కొన్ని అత్యవసరాలకు సంబంధించిన అంశాలపై సీఎం సమీక్షించనున్నారు. ధాన్యం కొనుగోలుతో పాటుగా, విత్తనాల కోరత, వర్షాలు, వరదలకు సంబంధించిన వాటిపై అధికారులతో సమీక్షించారు. దీనితో పాటు పలు ముఖ్యశాఖలపై కూడా అధికారులతో చర్చలు జరిపారు. అప్పుడు కోడ్ అందుబాటులో ఉండటంతో పూర్తి స్థాయిలో సమీక్షించడానికి నిబంధనలు అడ్డువచ్చాయి. ఇక కోడ్ కొనసాగుతుండగానే కేబినేట్ సమావేశం నిర్వహించాలని సర్కార్ నిర్ణయించింది. కానీ అందుకు ఎన్నికల సంఘం ప్రభుత్వానికి షాక్ ఇచ్చింది. కేబినేట్ సమావేశం కోసం నిర్ణయించిన మే 18 రోజున ఈసీ నుండి సమాధానం రాలేదు. దీంతో సమావేశం కోసం రాత్రి వరకు మంత్రులు, అధికారులు వేచి చూసారు. దీంతో సీఎం కేబినేట్ పర్మిషన్ రాకపోవడంతో వాయిదా వేశారు. మళ్లి ఈసి పర్మిషన్ రావడంతోనే మే 21 న నిర్వహించుకున్నారు. ఆ సమావేశంలో తెలంగాణ అవతరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాని కోసం ఈసీ అనుమతి కోరి ఉత్సవాలను నిర్వహించారు. ఇక కోడ్ ముగిసిన నేపథ్యంలో జూన్ 7 (శనివారం) నుంచి యధావిధిగా సచివాలయంలో విధులకు హాజరుకావాలని నిర్ణయించుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. నేటి నుండి పెండింగ్▯లో ఉన్న అంశాలపై దృష్టి సారించాలని భావిస్తున్నారు.

# పునః ప్రారంభమైన ప్రజావాణి

మొదటి పేజీ తరువాయి

వేల సంఖ్యలో తరలివచ్చారు. కాగా తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పెద్ద ఎత్తున వినతి పత్రాలు అందించారు. భారీగా తరలివచ్చిన జనం ప్రజాభవన్ బయట రోడ్డు మీద కూడా క్యూలైన్లు కట్టారు. ఒపిగ్గా తమవంతు వరకు నిరీక్షించి తమ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజావాణిలో వచ్చిన వినతి పత్రాల్లో పేర్కొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రజావాణి ఇంచార్జి జి.చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్యలు అధికారులను ఆదేశించారు.

# టీచర్ల ప్రమోషన్ల, ట్రాన్స్‌ఫర్లకు విడుదలకానున్న షెడ్యూల్

మొదటి పేజీ తరువాయి

గెజిటెట్ ప్రధానోపాధ్యాయులుగా, 6 వేల మంది ఎస్‌జీటీలు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనున్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలోనే ఒకట్రెండు రోజుల్లోనే టీచర్ల పదోన్నతుల షెడ్యూల్ విడుదల కావచ్చని పాఠశాల విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టారు. పోయిన ఏడాది ఎక్కడ ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచే మళ్లీ మొదలు కానుంది. మల్టీ జోన్-1లో కొంత ప్రక్రియ పూర్తయినందువల్ల దానికి ఒక షెడ్యూలు, మల్టీ జోన్-2కు మరో షెడ్యూలు జారీ కానున్నాయి. మల్టీ జోన్-1లో స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల నుంచి ప్రక్రియ ప్రారంభమవుతుంది. మల్టీ జోన్-2కు మరో షెడ్యూలు రానుంది.

# తెరపైకి కేటీఆర్ రాజీనామా అంశం

మొదటి పేజీ తరువాయి

జోరుగా చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల బాధ్యతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన భుజాల మీద వేసుకున్నారు. ఎన్నికల ప్రచారం అంతా తానే చూసుకున్నారు. అయినప్పటికీ ఎంపీ సీట్లు రాకపోగా కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే సీటును కూడా కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పార్టీ దారుణ ఓటమికి నైతిక బాధ్యత తీసుకుని తన పదవికి రాజీనామా చేయాలని గులాబీ కేడర్ సోషల్ మీడియాలో వరుసగా పోస్టులు పెడుతూ హోరెత్తిస్తున్నారు.

### దురుసు ప్రవర్తన వల్లే

బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గులాబీ బాస్ తన కొడకు కేటీఆర్‌కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించారు. సీఎంగా తాను అందుబాటులో లేకుంటే పార్టీ వ్యవహారాలు, నిర్ణయాలు కేటీఆర్ తీసుకుంటారని ప్లీనరీలోనే కేసీఆర్ ప్రకటించారు. అయితే, కేటీఆర్ తన కోటరీకి తప్పా ఎవరికీ పెద్దగా ప్రాధాన్యం ఇవ్వడం లేదని, సీనియర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను పెద్దగా పట్టించుకునే వారు కాదని కేడర్ గతం నుంచే ప్రధానంగా ఆరోపిస్తూ వస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా కేటీఆర్ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఒప్పుకోవడంతో పాటు కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వంపై నోరు పారేసుకోవడం, దురుసు తనంతో పార్టీకి మరింత నష్టం కలిగించారని ప్రధానంగా వినిపిస్తున్న ఆరోపణ.

### వరుసగా ఓటమి అయినా నో రివ్యూ

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత క్షేత్రస్థాయిలో పార్టీలో ఏం జరుగుతుందో ఇప్పటివరకు కేటీఆర్ సమీక్షలు చేయలేదని తెలుస్తోంది. ఇదే విషయాన్ని కేడర్ ప్రధాన తప్పిదంగా ఎత్తి చూపిస్తోంది. పార్టీ సీనియర్లు, కీలక నేతలు, కార్యకర్తలకు మధ్య గ్యాప్ కూడా ఓటమికి ప్రధానంగా కారణంగా తెలుస్తోంది. అసెంబ్లీలో ఓటమి తర్వాత కేడర్ తీవ్ర నైరాశ్యంలోకి వెళ్లిపోయింది. ఆ తర్వాత కీలక నేతలు అధికార పార్టీలోకి జంప్ అయ్యారు. మిగిలిన వారిపై అధికార పార్టీ కేసులు పెట్టడంతో పాటు గత ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫెయిల్యూర్, ఫోన్ ట్యాపింగ్ కూడా పార్టీ ప్రతిష్టను ఘోరంగా దెబ్బతీశాయి. ఇప్పటికైనా పార్టీ ఓటములపై రివ్యూలు నిర్వహిస్తే లోటుపాట్లు తెలుస్తాయని పార్టీని గాడిలో పెట్టే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ, ఆ దిశగా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవడం లేదని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఉద్యమకారులను గుర్తించకపోవడం, సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్లే కార్యకర్తలకు, పార్టీ ఎంపిక చేసిన అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులకు మధ్య గ్యాప్ పెరిగిందని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడైనా పార్టీ పెద్దల తీరు మారాలని, లేదంటే పార్టీకి, తమకు భవిష్యత్ ఉండబోదని కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా తెగ పోస్టులు పెడుతున్నారు. ముఖ్యంగా కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతల నుంచి తప్పుకుని వేరే వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

# ఏపీలో టీడీపీ గెలుపుతో తెలంగాణ తమ్ముళ్లలో జోష్

**పార్టీని వీడిన నేతలంతా సంగటితం అయ్యే అవకాశం**

**బీఆర్ఎస్ స్థానాన్ని భర్తీ చేయనుందా**

**తెలంగాణలో సవారీకి సన్నాహాలు**

హైదరాబాద్, జూన్ 07 (తీన్మార్ న్యూస్): ఏపీలో గెలుపు తెలంగాణ తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపింది. అదే ఉత్సాహంతో సైకిల్ సవారీకి రెడీ అవుతున్నారని తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో టీడీపీ ప్రాభవం కోల్పోయింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో 15 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ.. 14.55% ఓట్లను పొందగలిగింది. ఆ తర్వాత 2018లో జరిగిన ఎన్నికల్లో రెండు స్థానాలకు పడిపోయింది. ఓట్ల శాతం కూడా 3.51శాతానికి పడిపోయింది. 2018 ఎన్నికల సమయంలో కాంగ్రెస్, టీడీపీ కలిసి కూటమిగా ఏర్పడి పోటీ చేయగా కాంగ్రెస్ కు 19 సీట్లు వచ్చాయి. ఆ తర్వాత 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయలేదు. ఆ తర్వాత 2023లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ సిద్దమైంది. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారు టీడీపీ అధినేత చంద్రబాబు. ఖమ్మం, సికింద్రాబాద్ లలో భారీ బహిరంగసభలు నిర్వహించిన చంద్రబాబు తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తున్నట్టు ప్రకటించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన సమయంలో చంద్రబాబు అరెస్టయ్యారు. రాజమండ్రి జైల్లో ఉన్నారు. తెలంగాణలో పోటీకి నిరాకరించడంతో కలత చెందిన కాసాని నేరుగా హైదరాబాద్ వచ్చి బీఆర్ఎస్ లో చేరిపోయారు. దీంతో అప్పటి దాకా ఊపు మీదున్న తమ్ముళ్లు ఒక్క సారిగా డీలా పడిపోయారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు నుంచి టీడీపీ పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన నామా నాగేశ్వర్ టీడీపీలో చేరి సైకిల్ గుర్తుపై పోటీ చేస్తారని అది కాస్తా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు ఇంకా టీడీపీలోనే కొనసాగుతున్నారు. తెలంగాణలో నిర్వీర్యమైన బీఆర్ఎస్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు టీడీపీ అధినేత ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఇక్కడ పార్టీని నేతలు వీడారు. కార్యకర్తలు తెలుగుదేశంతోనే ఉన్నారని వారంతా అలాగే ఉన్నారు. ఈ సమయంలో పార్టీ ఎదుగుదలపై దృష్టిపెట్టడం సరైన నిర్ణయమని ఆయన భావిస్తున్నారు. కేంద్రంలో కూడా తెలుగుదేశం మద్దతు కీలకం కావడంతో బీఆర్ఎస్ లోకి వెళ్లిన టీడీపీ నేతలంతా భవిష్యత్తు కోసం ఆలోచించి తిరిగి టీడీపీలోకి వస్తారనే అంచనాలున్నాయి.

# టీకాంగ్రెస్ లో కొత్త పీసీసీ చీఫ్ పదవిపై చర్చ

**ఈనెల 27తో రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టి మూడేళ్లు పూర్తి**

**నెలాఖరులోగా కొత్త పీసీసీ ఎంపిక ఉంటందని పార్టీలో టాక్**




తెలంగాణ బ్యూరో, జూన్ 07 (తీన్మార్ న్యూస్): పీసీసీ చీఫ్ పదవి కోసం ఢిల్లీ బాట పట్టారు కాంగ్రెస్ నేతలు. ఈనెల 27తో రేవంత్ రెడ్డి పార్టీ పగ్గాలు చేపట్టి మూడేళు పూర్తవుతుంది. దీంతో ఈనెలాఖరులోగా కొత్త పీసీసీ ఎంపిక ఉంటందని పార్టీలో టాక్ నడుస్తోంది. ఇప్పటికే కొత్త పీసీసీ కోసం కసరత్తు చేస్తోంది ఏఐసీసీ. సీనియార్టీతో పాటు పార్టీకి విధేయంగా ఉన్న వారికే పార్టీ పగ్గాలు ఉంటాయని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి కూడా పీసీసీ ఎంపీకపై తన అభిప్రాయం చెప్పినట్లు టాక్ నడుస్తోంది. రీసెంట్ గా జరిగిన చిట్ చాట్ లో సైతం ప్రముఖ వ్యక్తికి పీసీసీ పదవి వస్తుందని సీఎం రేవంత్ చెప్పారు. ఇక రేపు ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం జరగనుంది. దీనిలో పార్లమెంట్ ఫలితాలపై, ఈ ఏడాదిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల రాష్ట్రాలపై చర్చ జరగనుంది. అదే విధంగా పలు రాష్ట్రాల పీసీసీ చీఫ్ ల మార్పుపై కూడా డిస్కషన్ చేసే అవకాశం ఉందంటున్నాయి పార్టీ వర్గాలు.

# ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కోరిన మోదీ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన రాష్ట్రపతిని కోరారు. ఆ మేరకు తనకు మద్దతిస్తున్న ఎంపీల పేర్లతో కూడిన జాబితాను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, మోదీ ఒకరికొకరు పుష్పగుచ్ఛాలు ఇచ్చిపుచ్చుకున్నారు. నరేంద్రమోదీకి రాష్ట్రపతి ఒక జ్ఞాపికను బహూకరించారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా రాష్ట్రపతి ఆహ్వానం మేరకు ఈ నెల 9న రాష్ట్రపతి భవన్‌లో ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసేందుకు మోదీ సిద్ధమయ్యారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రమాణస్వీకారం చేసేలా ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. ఆ రోజు ప్రధానితోపాటే కొందరు మంత్రులుగా కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నది. కేంద్రంలో ఈసారి బీజేపీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఎన్డీఏ కూటమిలో టీడీపీ, జేడీయూ ప్రధాన భాగస్వాములుగా ఉన్నాయి. ఇవాళ ఉదయం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నీ కలిసి నరేంద్రమోదీని తమ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నుకున్నాయి. అనంతరం మోదీ పార్టీ కురువృద్ధులు ఎల్కే అద్వానీ, మురళీ మనోహర్ జోషిలను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. చివరగా రాష్ట్రపతి ముర్మును కలిసి నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మళ్లీ 10 ఏళ్ల తర్వాత సంకీర్ణం

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు దేశాన్ని మరోసారి సంకీర్ణ రాజకీయాల యుగంలోకి తీసుకెళ్లాయి. పదేళ్ల తర్వాత ఓటర్లు ఏ పార్టీకి మెజారిటీ ఇవ్వకుండా తీర్పు చెప్పారు. దాంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ఈసారి ఓటర్లు బీజేపీకి 240 సీట్లే కట్టబెట్టడంతో కొంత నిరాశ ఎదురైనా ఎన్‌డీఏకు మెజారిటీ రావడంతో కమలనాథులు సంతృప్తి పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీ సొంతంగా 272 సీట్ల మెజారిటీకి మార్క్ చేరుకోలేకపోయినా, ఎన్‌డీఏ కూటమిగా 292 సీట్లు సాధించింది. దాంతో సునాయాసంగా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయబోతోంది. 2014, 2019 ప్రభుత్వాలకు భిన్నంగా నరేంద్రమోడీ తన పాలనలో మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడబోతోంది. ఎన్‌డీఏలో కీలక భాగస్వాములుగా మారిన టీడీపీ, జేడీయూ, ఎల్‌జేపీ, షిండే శివసేన, ఎన్సీపీ తదితర పార్టీల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వాన్ని నడపాల్సిందే. అయితే బీజేపీకి మెజారిటీ మార్క్ దాటకపోవడానికి గల కారణాలపైనా విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా యూపీలో ఠాకూర్లు, గుజ్జర్లు బీజేపీకి అండగా నిలబడలేదని తెలుస్తోంది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మారుస్తారనే విపక్షాల ప్రచారం ఠాకూర్లకు ఆగ్రహం తెప్పించడం వల్లే బీజేపీకి సీట్లు తగ్గాయని అంటున్నారు. అలాగే మహారాష్ట్రలో శివసేన, న్సీపీ పార్టీలను చీల్చడ మహారాష్ట్ర ఓటర్లకు ఆగ్రహాన్ని తెప్పించాయి. దాని ఫలితంగా బీజేపీకి ఆశించిన ఫలితాలు దక్కలేదు. వీటికి తోడు బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ సహా ఇండియా కూటమి చేసిన ప్రచారం దెబ్బ హిందీ రాష్ట్రాలలో బిజెపి స్ట్రయిక్ రేటును తగ్గించింది.ఇటు ఇండియా కూటమి అనూహ్యంగా పుంజుకుని బలమైన ప్రతిపక్షంగా అవతరించింది. ఇండియాకు 234 సీట్లు తెచ్చుకుని మెజారిటీ మార్క్‌కు దూరంగా ఆగిపోయింది. అ. విపక్షంలో కూర్చుంటామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించకపోవడంతో, ఆ కూటమి అధికారం కోసం ప్రయత్నిస్తుందనే చర్చ జరుగుతోంది. మెజారిటీకి 38 సీట్లు తక్కువగా ఉండడంతో నితీష్, చంద్రబాబు మద్దతు కోసం ఇండియా కూటమి తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయంటున్నారు. ఏ పార్టీకి సొంతంగా మెజారిటీ రాకపోవడంతో కేంద్రంలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గ్జిట్ పోల్స్, ఎగ్జాయిట్ పోల్స్ కు వ్యత్యాసం కనిపించింది. పదేళ్లు పూర్తి మెజారిటీతో ఉన్న బీజేపీ బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఎటువంటి ఒత్తిళ్లకు గురి కాలేదు. కానీ ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వం కాబట్టి మిత్ర పక్షాల నుంచి ఒత్తిడి ఉంటుంది. ఈ సారి బడ్జెట్ ఏ విధంగా ఉండబోతోందనే దానిపై సర్వత్రా చర్చ జరగుతోంది. గత బడ్జెట్ వరకు ఎన్డీయే ప్రభుత్వం దృష్టి అంతా ఆర్థిక వ్యవస్థ వృద్ధిపైనే నిలిపింది. కానీ ఇప్పుడు మిత్రపక్షాలకు కానుకలు ఎక్కువ ఇవ్వాల్సి రావచ్చని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే మూడో సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. కొత్త ప్రభుత్వం జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి బడ్జెట్ పెడుతుంది. ఎగ్జిట్ పోల్స్ కు అనుగుణంగా సీట్లు వస్తే పరిస్థితి మరోలా ఉండేది. ప్రభుత్వం మొత్తం బడ్జెట్ మూలధన వ్యయంపై దృష్టి పెట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితులు భిన్నంగా మారాయి. సంకీర్ణ ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడబోతోంది, ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వ ఎజెండాలో కూడా మార్పు కనిపిస్తుంది.విశ్లేషకుడు శైలేంద్ర భట్నాగర్ ఈ సారి మోడీ ప్రభుత్వం పెట్టే బడ్జెట్ 2024-25లో ఏమి భిన్నంగా కనిపించవచ్చో వివరించారు. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది కాబట్టి బడ్జెట్‌లో దాని ప్రభావం కనిపిస్తుందని అన్నారు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు పీఎం మోడీ తన ప్రభుత్వం మూడోసారి ఎన్నికైతే భారత ఆర్థిక వ్యవస్థపై ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. కానీ ఫలితాలు ప్రభుత్వాన్ని ఆలోచనలో పడేశాయి.ఆర్థిక వ్యవస్థ వేగానికి సంబంధించి మోడీ ప్రభుత్వం వెనుకడుగు వేసే మూడ్‌లో లేనట్లు కనిపిస్తోంది. ఎన్నికల ఫలితాల అనంతరం జాతిని ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ, భారత ఆర్థిక వ్యవస్థను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని, దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని హామీ ఇచ్చారు. అయితే, ఈ ఏడాది పూర్తి బడ్జెట్‌లో మోడీ మహిళలు, రైతులు, యువత కోసం పెద్ద ప్రకటనలు చేస్తారనడంలో ఎలాంటి సందేహంలేదు.

×పీఎం ఆవాస్ మోజన కింద 3 కోట్ల ఇళ్లు నిర్మించామని, వచ్చే ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో మరో 2 కోట్లు నిర్మిస్తామని చెప్పారు×గర్భాశయ క్యాన్సర్ నివారణకు వ్యాక్సినేషన్‌ను ప్రోత్సహిస్తాం, 9-14 సంవత్సరాల బాలికలకు ఉచిత వ్యాక్సినేషన్ చేస్తామని వివరించారు.×ఇప్పటి వరకు కోటి మంది మహిళలను లక్ పతి దీదీగా మార్చారు. ఈ లక్ష్యాన్ని 2 కోట్ల నుంచి 3 కోట్లకు పెంచారు.×ఖఓ గతి శక్తి కింద 3 కొత్త కారిడార్లు నిర్మిస్తాం, రాబోయే 10 సంవత్సరాల్లో విమానాశ్రయాల సంఖ్య 149 కి పెంచుతాం. ×వందే భారత్‌కు చెందిన 40,000 బోగీలను అప్‌గ్రేడ్ చేస్తాం. మెట్రో, నమో భారత్ ఇతర నగరాలకు అనుసంధానిస్తాం.లోక్ సభ ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కొత్తగా ఏవైనా చేరుస్తారని భావిస్తున్నారు. సామాన్యులకు పన్ను రాయితీ, రైతుల కోసం ప్రత్యేక ప్రకటనలు, ఇదే కాకుండా, ప్రధానమంత్రి ఉజ్వల పథకం వంటి ఇతర పథకాన్ని తీసుకురావచ్చు. అయితే, వీటితో పాటు, ఆర్థిక వ్యవస్థ వేగాన్ని కొనసాగించేందుకు మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, తయారీ రంగంపై దృష్టి పెడుతుంది. నరేంద్రమోడీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రింగా ఇప్పటివరకు పూర్తి మెజారిటీ ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని నడిపారు. తొలిసారిగా సంకీర్ణ ప్రభుత్వానికి నేతృత్వం వహించబోతున్న నరేంద్రమోడీ ఆ దిశగా పట్టువిడుపులతో, భాగస్వాముల ఆకాంక్షలను సంతృప్తి పరుస్తూ పాలనను కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ప్రకృతి సహజ సంపద మింగేస్తున్న అనకొండలు



- జీవకోటికి ప్రాణంపోసే గుట్టలను కొండలను తవ్వుకో.. అమ్ముకో.. తినుకో..
- కొండలు గుట్టలు పచ్చని పకృతి సంపదతోనే ప్రాణవాయువు ఆక్సిజన్
- అక్రమార్కులు అమ్మ పాలు తాగి రొమ్ము గుద్దుతున్న పరిస్థితి
- ప్రకృతిని పూర్తిగా నాశనం చేసే దిశగా భారీగా దోపిడి
- వనపర్తి జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలి
- జిల్లా మైనింగ్ పొల్యూషన్ కంట్రోల్ అధికారుల చర్యలు శూన్యం
- నిత్యం బ్లాస్టింగ్ బాంబుల మోతతో తల్లాడి అల్లాడుతున్న అడవి తల్లి
- అనుమతులు గోరంత తవ్వకాలు కొండంత
- మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతున్న దందా
- రైతుల వ్యవసాయ బోర్లు కూలిపోతున్నాయి
- కాంట్రాక్టర్ల ధన దాహానికి జిల్లాలో కొండలు, గుట్టలు కనుమరుగు
- నెమలి పిచ్చుకలు పావురాలు కోతులు వివిధ రకాల పక్షులు జంతువులు మృతి చెందుతున్న పట్టింపేది
- రాబోయే రోజులో మూల్యం చెల్లించక తప్పదు
- దేవరకద్ర నియోజకవర్గ నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలో కొత్తకోట మండలంలో అక్రమార్కుల తాకిడికి ప్రకృతి సంపద అయిన గుట్టలు కొండలు కనుమరుగవుతున్నాయి. నేలమ్మ.. నేలమ్మ.. నేలమ్మా%ా% నీకు వేల వేల వందనాలమ్మా..' అని భూమిని సమస్త జీవకోటికి ప్రాణం పోసే తల్లిగా, పచ్చి బాలింతగా అభివర్ణించారు.కవి సుద్దాల అశోక్ తేజ. అటువంటి అమ్మ పాలు తాగి, రొమ్ము గుద్దుతున్న పరిస్థితి. వనపర్తి జిల్లా, కొత్తకోట అంటే అందమైన గట్టులున్న ప్రాంతం, ఇంతటి సుందరమైన ప్రాంతాన్ని మైనింగ్ పేరుతో కాంట్రాక్టర్ మదనాపురం క్రషర్ యజమానూలు కొన్ని రోజులుగా కాంట్రాక్టర్ల ధన దాహానికి జిల్లాలో కొండలు, గుట్టలు మింగేస్తున్నారని దేవరకద్ర నియోజకవర్గం నాయకులు బసిరెడ్డి సంతోష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. వనపర్తి జిల్లా, కొత్తకోట మండలం, సమీపంలో వడ్డెవాట గ్రామం శివారులో మైనింగ్ మాఫియా అడ్డం దిడ్డంగా ఎక్కడ పడితే అక్కడ గుట్టలను తోలచటం వలన పశు పశుపక్ష్యాదులకు, చిన్న చిన్న జీవరాశులకు అవాసం కూడా కనుమరుగవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతిని నాశనం చేసే దిశగా చర్యలు సాగిస్తూ ఆ అమ్మకే కంటనీరు తెప్పిస్తున్నాంమని కోరారు. గాలి, నీరు, నేల, నింగిని కాలుష్యం చేస్తూ మానవ మనుగడను అస్తవ్యస్తం చేస్తున్నాం. జీవజాతులకు ముప్పు తెచ్చిపెడుతున్నామని అన్నారు. క్వారీ తవ్వకాలు ప్రకృతిని కొల్లగొట్టే చర్యలు మరింతగా పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తున్నాయి. వీటన్నింటి పర్యవసానాలే భూగోళం వేడెక్కిపోతోంది. గత కొన్ని ఏళ్లగా వాతావరణంలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. అసాధారణ ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి. రికార్డులు బద్దలయ్యేలా వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయని కోరారు.ప్రాంతాలకు అతీతంగా వడగాడ్పులు, రికార్డు స్థాయి అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఓ హెచ్చరిక. రుతుపవనాలు గతి తప్పుతున్నాయి. కాలాలు మారుతున్నాయి. అడవులు అంతరిస్తున్నాయి. మంచుకొండలు కరుగుతున్నాయి. వర్షాలు ఆవిరవుతున్నాయి. భూమి బీటలు వారి, వ్యవసాయం కుంటుపడుతోంది. ఆహార కొరత ఏర్పడుతోంది. ఇది మానవాళికే పెను ప్రమాదం. భవిష్యత్తు తరాలకు ప్రశ్నార్థకం. అందుకే ఇప్పుడైనా మేల్కొందాం. పచ్చని చెట్లతో భూ వాతావరణాన్ని పరిరక్షించుకుందాం. భూమాతను కాపాడుకుందాం. చెరువులు, కుంటలు నాశనమవుతున్నాయి.. పశువులకు మేత కూడా దొరకని దుస్థితి.. భూగర్భజలాలు ఇంకిపోతున్నాయి. ఆవాసాలు చెదిరిపోయి వన్యమృగాలు గ్రామాల్లోకి వచ్చి ప్రజలపై పడుతున్నాయి.



గ్రామాలను ఆనుకొనే మైనింగ్ చేస్తుండటంతో ఇళ్లు బీటలు వారుతున్నాయి. ఇలా అనేక రకాల ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నా, ప్రకృతి వనరుల దోపిడీ యథేచ్ఛగా సాగిపోతూనే ఉంది.వనపర్తి జిల్లాలో పరిస్థితి ఇది.. అధికారికంగా కొంత, అనధికారికంగా మరికొంత! లీజుదారుల్లో ప్రజాప్రతినిధులు, వారి అనుచరులే ఎక్కువమంది. అడిగేవాళ్లు లేకపోవడంతో వీరంతా కలిసి జిల్లానే కొల్లగొడుతున్నారు! జిల్లాలో ప్రకృతి వనరుల దోపిడీ యథేచ్ఛగా సాగిపోతోంది. ఇక్కడ పదుల సంఖ్యలో కాదు, వందల్లో గ్రానైట్, క్వారీలను లీజుకు ఇచ్చేసింది గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ఎక్కడ చూసినా కొండలను తవ్వేస్తున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. పక్కన గ్రామాలున్నాయా నీటివనరులున్నాయా? దీనివల్ల భవిష్యత్తులో జరిగే నష్టాలేమైనా వస్తాయా? అనే విషయాలను ఏమాత్రం పట్టించుకొనే పరిస్థితి లేదు. రోడ్డుపై వాహనాలను ఆపి మందుగుండుతో కొండలను పగులగొడుతున్న సంఘటనలు సర్వసాధారణం. కొన్నిచోట్ల పగలు, రాత్రి అనే తేడా కూడా లేదు. కొండలు, గుట్టలు ధ్వంసం చేసేస్తున్నారు. లీజుదారుల్లో ఎక్కువమంది ప్రజాప్రతినిధులు, వారి అనుచరులే. వీరికి ప్రభుత్వ అండదండలు పుష్కలంగా ఉండటంతో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకొనే పరిస్థితి లేదు.తాత్కాలిక పరిమిషన్ లతో పర్మినెంట్ గా మైనింగ్ సాగిస్తుంది అని తెలుస్తుంది. వివిధ శాఖల అధికారులు ఈ మైనింగ్ మాఫియా అక్రమాలకు అండదండలు సాగిస్తోంది.ఈ గుట్టల్లో జరిగే అక్రమ మైనింగ్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రకృతి సహజ సంపదను భావితరాలకు వారసత్వంగా కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు. అధికారుల సహకారంతో ఇష్టారీతిన క్రషర్లు నడుపుతున్నారనే ఆరోపణలున్నాయి. విచ్చలవిడిగా బ్లాస్టింగ్ చేస్తుండడంతో తహసీల్దారు కార్యాలయం, పోలీస్‌స్టేషన్ కి కూత వేటు దూరంలో రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు వారి వ్యాపారానికి పూర్తిగా సహకరిస్తున్నారనే ఆరోపణలు చేశారు. దీంతో ఈ ప్రాంతంలో ఉన్న గుట్టలను ధ్వంసం చేసి కంకరగా మార్చి రూ.కోట్లుగడిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పేలుళ్లు, తెల్లవారింది మొదలు గుట్టలను ధ్వంసం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద ఎత్తున జిలెటిన్ స్టిక్స్ ఉపయోగిస్తూ బాంబుల మోత మోగిస్తున్నారని కోరారు. అనుమతి గల వ్యక్తుల నుంచి మాత్రమే పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలని, అనుభవం, నైపుణ్యం గల వ్యక్తులే పేలుళ్లు జరపాలి. అనుమతి ఇచ్చిన లోతులో మాత్రమే పేల్చాలనే తదితర నిబంధనలు ఉన్నా క్రషర్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఇష్టారీతిన పేలుల్లు జరుపుతుండడంతో సమీప వ్యవసాయ క్షేత్రాల్లో బోర్లు కూలిపోతున్నాయి. ఎప్పుడూ ఏం జరుగుతుందోనని చుట్టూ ప్రక్కల రైతులు భయంతో కాలం వెల్లదీస్తున్నారు. క్వారీలకు మైన్స్ సేఫ్టీ, లేబర్ సేఫ్టీ అనుమతులు లేవు. ఏ ఒక్క క్వారీలో అంబులెన్స్ అందుబాటులో లేదు. ప్రమాదం జరిగినప్పుడు లేబర్ లు మృతి చెందుతున్నారు. సర్టిఫీకేట్ కలిగిన బాస్టర్ మాత్రమే బ్లాస్టింగ్ చేయాలని కానీ ఒక్క బాస్టర్ కూడా లేకుండా అన్ని క్వారీల్లో బ్లాస్టింగ్ చేస్తున్నారు. బాంబులు ఎప్పుడు పేల్చుతారో తెలియక పొలాల దగ్గరికి పోవాలంటే భయంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడ మీద పడుతున్నాయో అనే ఆందోళన చెందాల్సిన దుస్థితి, రాళ్లు తలకు తాకకుండా హెల్మెట్ పెట్టుకొని పొలాల వద్దకు పోవాల్సి వస్తుందని ఆరోపణలు. అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో ఇటువైపు పొలాల వద్దకు రైతులు వెళ్ళాలంటే వణుకు పుడుతుంది.పర్యావరణం సమతుల్యత దెబ్బ తినే అవకాశాలు ఉన్నాయని పర్యావరణ ప్రేమికుల ఆందోళన చెందుతున్నారు. సమీప గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న మైనింగ్ క్వారీని పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణను రైతులు, గ్రామస్తులు ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారు. ప్రాణాలు తీసే క్వారీ మైనింగ్ మాకొద్దని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి క్వారీ మైనింగ్ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని కోరారు.



# విద్యుత్ షాక్ తో గేదెలు మృతి

- భారీగా అస్తి నష్టం
- దిక్కుతోచని స్థితిలో రైతు చిల్లా వెంకటయ్య





భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్): విద్యుత్ షాక్ కి గురై గేదెలు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రామన్నపేట మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన చిల్ల వెంకటయ్య అనే రైతుకు చెందిన 5 గేదెలు రోజువారీగా మేతకి విడిచిపెట్టారు. అదే క్రమంలో సాయంత్రం మూడు గేదెలు తిరిగి వచ్చాయి. మిగితా రెండు గేదెలు తిరిగి రాకపోవడంతో రైతు వెంకటయ్య చుట్టూ ప్రక్కల ప్రాంతలో వెతికినా రాత్రి వరకు వాటి జాడ దొరకలేదు. అవి అటుగా వెళ్లి మండలంలోని మునిపంపుల గ్రామశివారు రైతుల భూమిలో గల కరెంట్ ట్రాన్స్ఫార్మర్ కి తగిలి షాక్ తో మృతి చెందినట్టు ఉదయం అక్కడి ప్రాంత ప్రజలు సమాచారం ఇవ్వడంతో వెళ్లి చూడగా అట్టి గేదెలు వెంకయ్యకు చెందినవి కావడంతో రైతు దిక్కు తోచని స్థితిలో ఉండి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రాణంగా పెంచి పోషించుకునే గేదెలు చనిపోవడంతో సుమారు వాటి విలువ రెండు లక్షల రూపాయల ఉంటుందని తనకి ఉన్న వాటిలో పెద్ద గేదెలు అందులో ఒకటి సుడితోటి, మరొకటి పాలు ఇచ్చే గేదెలు అవ్వడం వాటి ద్వారానే కుటుంబం జీవనం సాగిస్తున్నారు. రైతును ప్రభుత్వం చిరువ తీసుకుని ఆదుకోవాలని గ్రామస్థులు, చుట్టూ ప్రక్కల వారు కోరుతున్నారు.

# చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత



రామన్నపేట,జూన్ 07(తీన్మార్ న్యూస్): మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన చిన్ననాటి స్నేహితుడు ఎర్ర సాయికుమార్ గత కొద్ది రోజులగా అనారోగ్యంతో భాధపడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సమాచారం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఇంటికి వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దుఅని మనోధైర్యం కల్పించి స్నేహితులు రూ.23,500/- ఆర్థిక సహాయం అందిజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం అశోక్, ఊల్లే కృష్ణ, బాతరాజ్ ప్రవీణ్, మర్రి శివకుమార్, బోదాసు రాము, దగ్గుల మల్లేష్, నాగు సంతోష్, నల్ల రాజశేఖర్, పంది సురేష్, కంబాలపల్లి స్వామి, నిరుడు వెంకటేష్, కంబాలపల్లి సంపత్, పూసాజు నాగేంద్రచారి, గునిగంటి నరేష్, రేపాక మురళి, కొలుకులపల్లి ప్రశాంత్, అప్పు మల్లేష్, దగ్గుల మల్లేష్, పూస నవీన్, మాడుగుల ప్రశాంత్, కుకుట్ల మహేష్, శివరాత్రి మహేష్ బాబు, భాస్కర్ నల్ల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ యూనియన్



ములుగు, జూన్ 07 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా పార్లమెంట్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించినందుకు గాను ములుగు జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా మరియు జెఏసి చైర్మన్ పోలు రాజు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ ప్రజలందరినీ చైతన్య పరుస్తూ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉద్యోగులందరికీ సమన్వయ పరుస్తూ శాంతియుతంగా ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారని అన్నారు. జిల్లా కలెక్టర్ ని టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా తరపున అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్యా లాల్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, ములుగు యూనిట్ అధ్యక్షులు టి. ప్రదీప్, రాంగోపాల్, పిట్టల రవి, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**- రోజు వాడే అప్డేట్ డీలర్ల బోర్డుపై ఉంచాలి గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి**

**- రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు, గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా**

**- పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుంది**

**- లూజుగా ఉన్న సంచులు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు**

**- వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్**





దేవరకద్ర ప్రతినిధి, జూన్ 07(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, కొత్తకోట మండలకేంద్రంలో విత్తన డీలర్ల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు. విత్తన స్టాక్ రిజిస్టర్లు, విత్తన కొనుగోలు, అమ్మకాల, బిల్లు బుక్‌లు ఏవో షేక్ మున్న కలిసి తనిఖీ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని అన్నారు. డీలర్ల దగ్గరనే విత్తన ప్యాకెట్లు కొనుగోలు చేయాలని, డీలర్లు రైతులకు విత్తన రసీదు, విత్తన రిజిస్ట్రేషన్ ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి పంపిన పట్టికను బోర్డుపై ఉంచాలన్నారు. రోజు వాడే అప్డేట్ డీలర్ల బోర్డుపై ఉంచాలని సూచించారు. విత్తన కొనుగోలు పై రైతులకు గ్రామ పంచాయతీ పరిధిలో సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. కొనుగోలు పై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని, తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జిఎస్టి నంబరు తది తరవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా ఇవ్వాలని సూచించారు. రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి. లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదని, కొను గోలు చేసిన విత్తన ప్యాకెట్ నంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలన్నారు. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యేవరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని పేర్కొన్నారు.

# చెరువులు, కుంటల స్థలాలు కబ్జాలు

**- స్పందించని అధికారులు**



రాజాపేట, జూన్ 07(తీన్మార్ న్యూస్): మండలంలో ఐబి పరిధిలో ఉన్న ప్రభుత్వ కుంటలు చెరువులు కబ్జాలకు గురవుతున్నాయి. నమిల గ్రామ పరిధిలో ఉన్న కుంట స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా చేసుకొని దర్జాగా ఫెన్సింగ్ చేశారు. శుక్రవారం ఇట్టి విషయాన్ని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. కుంట స్థలం అక్రములతో పాటు సంబంధిత కాలువను కూడా పూడ్చివేశారు. దీంతో కుంటలోకి నీరు రావడం కష్టతరంగా మారడంతో పాటు కాల్వల ద్వారా వెళ్లే నీరు పంట పొలాలను ముంచేత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలా మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో ఉన్న కుంటల చెరువుల పరిస్థితి ఇదేవిధంగా ఉందని రైతులు చెబుతున్నారు. నమిల కుంట కబ్జా విషయంపై సంబంధిత వ్యక్తిని వివరణ కోరగా తాను కుంట స్థలాన్ని కబ్జా చేయలేదని తాను కొనుగోలు చేసిన ఎకరం స్థలం పరిధిలో ఫెన్సింగ్ చేసినట్లు వివరించారు. అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అన్ని కుంటలు చెరువుల స్టలాల ఆక్రములపై సర్వేలు చేసి చర్యలు తీసుకొని ప్రభుత్వ పరిధిలోని రైతులకు అవసరమయ్యే కుంటలు చెరువులను సంరక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి

**మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ములుగు, జూన్ 07 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని, మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిషన్ భగీరథ ఎస్ ఈ శ్రీనివాస్ రావు తో కలిసి మిషన్ భగీరథ సర్వే మొబైల్ అప్పికేషన్ నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే ముఖ్య ఉద్దేశం తో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ సర్వే కు శ్రీకారం చుట్టిందని ములుగు జిల్లాలో ఈ సర్వే ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విజయవంతం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ సర్వేలో సర్వేయర్ కు కేటాయించిన గ్రామాలలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని, ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా లేదా, ఉంటే ఆ కుటుంబానికి సరిపడ నీరు అందుతుందా లేదా కనెక్షన్ ఉన్నా కూడా నల్లా పని చేయకపోతే ఎందుకు పని చేయడం లేదు అనే అంశాలను పూర్తి వివరాలు మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ ఎస్ ఈ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మిషన్ భగీరథ సర్వే ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని నల్లా కనెక్షన్ తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని నల్లా కనెక్షన్ లేని గృహాలకు త్వరలోనే నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుంది తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈ ఈ సుభాష్ , డి ఈ హజార్, ములుగు ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ లు, ఏ ఈ లు , ఫిల్డ్ అసిస్టెంట్లు, వి వో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన గ్రామ కంఠం భూములు

**పట్టించుకోని రెవిన్యూ అధికారులు**

**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**



ధన్వాడ, జూన్ 07 (తీన్మార్ న్యూస్): ధన్వాడ మండల కేంద్రంలోని మండల తాసిల్దార్ కి ఫిర్యాదు చేసిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ధన్వాడ గ్రామంలో గ్రామ కంఠం భూముల్ని కబ్జాకు గురవుతున్నాయి. గ్రామంలో ఎక్కడెక్కడ గ్రామ కంఠం భూములు ఉన్నాయో అక్కడ సర్వే చేయించి, సర్వే రిపోర్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కబ్జా కోరల్లో ఉన్న భూముల్ని విడిపించి , వాటికి హద్దులు గుర్తించి, కంచే వేసి గ్రామ కంఠం భూములు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన గ్రామకంఠం భూములను పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, అక్రమ నిర్మాణాలకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ పిసి జిల్లా నాయకులు స్వామి, బాలయ్య, రమేష్, బాలరాజు, చినరాజు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి (జే సి జె)మోడల్ టెస్ట్ కరపత్రము విడుదల

**- జయప్రదం చేయాలని పిలుపు**

**- ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**



రామన్నపేట, జూన్ 07(తీన్మార్ న్యూస్): ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జ్ (జెసిజే) మోడల్ టెస్టును 9వ తేది న ఉ10 గంటలకు అంబేద్కర్ లా కాలేజీలో హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లో జరిగే మోడల్ టెస్ట్ కరపత్రాన్ని రామన్నపేట బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ అడ్వకేట్ జనుకల ప్రభాకర్ లు కలిసి కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యం, ఆసక్తి కలిగిన న్యాయవాదులందరూ ఈ మోడల్ టెస్టు రాయడం ద్వారా అనుభవం ఏర్పడుతుందని రాబోయే కాలంలో జూనియర్స్ సివిల్ జడ్జి పోస్టులను కూడా సొంతం చేసుకోవచ్చని వారు అన్నారు న్యాయవాదులందరూ మోడల్ టెస్ట్ హాజరై టెస్ట్ వ్రాయాలని ఈ సమాచారాన్ని అందరి న్యాయవాదులకు చేరవేసి పెద్ద సంఖ్యలో న్యాయవాదులు మాడల్ టెస్ట్ లో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, సుక్క శ్రవణ్ కుమార్, దినేష్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు అభినందనలు

**జిల్లా యువజన క్రీడల అధికారి తుల రవి**



ములుగు, జూన్ 07 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా యువజన క్రీడల అధికారి తుల రవి రాష్ట్రస్థాయిలో మెడల్స్ గెలుపొందిన క్రీడాకారులని అభినందించారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6 ,7 తేదీలలో హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ములుగు జిల్లా ఏటూర్ నాగారం క్రీడాకారులు 8 మెడల్స్ గెలుపొందారు. సంజన గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, వైష్ణవి దేవి సిల్వర్ మెడల్, హరి ప్రియ బ్రాంచ్ మెడల్, అప్రోచ్ సిల్వర్ మెడల్, మనీష్ బ్రాంచ్ మెడల్, రాధిక బ్రాంచ్ మెడల్, నిక్షిత బ్రాంచ్ మెడల్ ఈ క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి తుల రవి క్రీడాకారులను అభినందించారు. ఇలాగనే క్రీడల్లో రానిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి తెలంగాణ గవర్నమెంట్ లో క్రీడలకు 2% కల్పించింది ఎంబిబిఎస్, అగ్రికల్చర్ బీటెక్ వివిధ కాలేజీలలో క్రీడల సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయి లాగనే క్రీడలు వల్ల ఆరోగ్యంగా ఉంటారు. జిల్లాలో క్రీడలను డెవలప్ చేయడం కోసం మేము కృషి చేస్తాను ఇలాగనే జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు గెలుపొంది జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి గారు, కోచ్ పర్వతాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లా యువజన క్రీడల అధికారి తుల రవి రాష్ట్రస్థాయిలో మెడల్స్ గెలుపొందిన క్రీడాకారులని అభినందించారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 6 ,7 తేదీలలో హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో ములుగు జిల్లా ఏటూర్ నాగారం క్రీడాకారులు 8 మెడల్స్ గెలుపొందారు. సంజన గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, వైష్ణవి దేవి సిల్వర్ మెడల్, హరి ప్రియ బ్రాంచ్ మెడల్, అప్రోచ్ సిల్వర్ మెడల్, మనీష్ బ్రాంచ్ మెడల్, రాధిక బ్రాంచ్ మెడల్,నిక్షిత బ్రాంచ్ మెడల్ ఈ క్రీడాకారులను జిల్లా క్రీడల అధికారి తుల రవి గారు క్రీడాకారులను అభినందించారు. ఇలాగనే క్రీడల్లో రానిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడల వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నాయి తెలంగాణ గవర్నమెంట్ లో క్రీడలకు 2% కల్పించింది ఎంబిబిఎస్, అగ్రికల్చర్ బీటెక్ వివిధ కాలేజీలలో క్రీడల సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయి లాగనే క్రీడలు వల్ల ఆరోగ్యంగా ఉంటారు. జిల్లాలో క్రీడలను డెవలప్ చేయడం కోసం మేము కృషి చేస్తాను ఇలాగనే జిల్లా క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు గెలుపొంది జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి, కోచ్ పర్వతాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు

**- సంబరాలలో కాంగ్రెస్ శ్రేణులు**





రామన్నపేట, జూన్ 07(తీన్మార్ న్యూస్): పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలుపొందడంతో సుభాస్ సెంటర్లో బాణాసంచగలరు కాల్చి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు మహమ్మద్ నాసర్, వనం చంద్రశేఖర్, కేశవదాస్ వెంకటేశం, ఎండి మహబూబ్, ఏ.లక్ష్మణ్, అనంత కుమార్, సాల్వేర్ ప్రవీణ్, ఎండి మన్సూర్ అలీ, ఎండి బషీర్ దౌల, గురుకు శివ, బొడ్డు శంకరయ్య, మొహమ్మద్ తాహిర్, మొహమ్మద్ రిజ్వాన్, మేడి శంకర్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, వల్లపు రవి, ఎల్ ప్రవీణ్, ఎండి కరీం, ఎండి అజార్, మోటే మహేష్, మోటే క్రాంతి, కేశవదాస్ ఉదయ్, గంగాపురం శంకర్, కృష్ణ, సురేష్, సైదా చారి, చుల్లేటి పాండురంగ చారి, సుర్వి నరేష్, కక్కిరేణి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం



రాజాపేట, జూన్ 07(తీన్మార్ న్యూస్): ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజపేట గ్రామానికి చెందిన నిరుపేద నిరుపేద కుటుంబానికి చెందిన దొంతి మహేష్ కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. మండల ప్రజలు, స్నేహితుల సహకారంతో రూ.60,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్ గౌడ్, కుమ్మరి లక్ష్మణ్, చింతల కృష్ణ, సంగెం మధు, ఎర్రగోకుల వినోద్, కోయ మధు, ఎర్రగోకుల కృష్ణ, చింతల దేవదాసు,భరత్, ప్రశాంత్, అభయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు, పలువురు జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులకు, దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

**కుమారుడి అనారోగ్యానికి ఆర్థిక సాయం అందించి ఎస్ఐ**

**ధన్యవాదాలు తెలియజేసిన ఆటో యూనియన్ నాయకులు**



తాడ్వాయి, జూన్ 07 (తీన్మార్ న్యూస్):: శుక్రవారం కాటాపూర్ గ్రామానికి చెందిన గాంధెర్ల శంకర్ అనే ఆటో డ్రైవర్ కుమారుడు స్నేహిత్ అనారోగ్యం కారణంగా వరంగల్ యంజియంలో వైద్యం పొందుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబం వారిది, విషయం తెలుసుకొని మానవతా దృక్పథంతో చలించిన స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వారి సిబ్బందిలో ఓ కానిస్టేబుల్ ని హాస్పిటల్ కు పంపించి మెరుగైన వైద్యం అందించేలా వైద్యులతో మాట్లాడి, ఖర్చుల సహాయార్థం రూ. 3000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఆటో డ్రైవర్ కుటుంబాన్ని అండగా నిలబడ్డ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డికి ఆటో యూనియన్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయం పై స్థానిక ప్రజలు సర్వత్రా ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిని కొనియాడుతున్నారు.

# బస్సు కండక్టర్ ను కొట్టిన వ్యక్తికి 3 నెలల జైలు శిక్ష



శ్రీనివాస్ రెడ్డి ఫైల్ ఫొటో



రామన్నపేట, జూన్ 07(తీన్మార్ న్యూస్): ఆర్టీసీ బస్ కండక్టర్ ను కొట్టిన ఛింతల శ్రీనివాస్ రెడ్డికి అనే వ్యక్తికి శుక్రవారం నాడు రామన్నపేట అడిషినల్ కోర్టు జడ్జి చందన 3 నెలలు జైలు శిక్ష విధించారు. కేసు వివరాలు తేదీ 15 మార్చి 2024 నాడు ఆర్టీసీ బస్ ఏపి29జెడ్2232 సాయంత్రం సమయంలో చౌటుప్పల్ నుండి రామన్నపేటకు వస్తున్న బస్సులో అంబాబావి గూడెంకు చెందిన ఛింతల శ్రీనివాస్ రెడ్డి జై కేసారం స్టేజి దగ్గర ఎక్కి రామన్నపేటకు వస్తుండగా బస్సులో ఉన్న కండక్టర్ తో గొడువ పడి, చేతులతో కొట్టి మరియు భూతులు తిట్టిన విశయమై పోలీస్ స్టేషన్ కు పిర్యాదు రాగా ఎస్ఐ పి.మల్లయ్య కేసు నమోదు చేసి విచారణ చేపట్టి, చార్జి షీట్ కోర్టుకు దాఖలు చేయగా, విచారణ చేపట్టినా రామన్నపేట జడ్జి, సాక్షులను విచారించి, సదరు ఛింతల శ్రీనివాస్ రెడ్డి పై నేరం రుజువు అయినందున 3 నెలలు జైలు శిక్ష విధించారు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన రామన్నపేట ఎస్ఐ పి. మల్లయ్య, కోర్టు కానిస్టేబుల్ రామాచారి, మరియు ఎపిపి పి. వెంకట అవినాష్ లు కృషి చేసినట్లు ప్రకటనలో తెలియజేశారు.

# చేప ప్రసాదం పంపిణీకి విస్తృత ఏర్పాట్లు

హైదరాబాద్, జూన్ 7 : మృగశిర కార్తె రానుండటంతో హైదరాబాద్‌లో చేప మందు ప్రసాదం అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్తమా సహా శ్వాసకోస సంబంధిత ఇబ్బందులు ఉన్నవారికి బత్తినసోదరుల ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఈ చేపమందును ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగానే ఈఏడాది సైతం చేపప్రసాదం అందించనున్నారు. మృగశిరకార్తె ప్రారంభం కానుండటంతో ఈనెల 8 నుంచి నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో చేపమందు ప్రసాదం పంపిణీ చేయనున్నారు. బత్తిన కుటుంబం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏటా పెద్దఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా చేపమందు అందించనుండటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్తమా ఉన్న రోగులకు ఈ చేపమందు దివ్య ఔషధంలా పనిచేస్తుందన్న ప్రచారం నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల నుంచేగాక...మహారాష్ట్ర, కర్ణాటక నుంచీ పెద్దఎత్తున ప్రజలు తరలివస్తుంటారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కౌంటర్లు ఏర్పాటు చేసి వరుస క్రమంలో ఈ మందు అందజేస్తారు. మృగశిరకార్తె రోజు అందించే ఈ చేపమందు ప్రసాదం కోసం ముందురోజు రాత్రికే వచ్చి క్యూలైన్‌లోనే వేచి ఉంటారు. అందుకు అనుగుణంగా అధికారులు లైట్లు,బారికేడ్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. బత్తిన కుటుంబం కొన్ని దశాబ్దాలుగా ఈ చేపమందును ఉచితంగా అందజేస్తోంది. బత్తిన శంకర్‌గౌడ్ వాళ్ల తాతకు ఓ సాధువు ఈ మందు తయారీ విధానం నేర్పించి ఉచితంగా అందజేస్తే కుటుంబానికి మేలు జరుగుతుందని చెప్పడంతో అప్పటి నుంచి ఈ చేపప్రసాదం అందజేస్తున్నారు. ఇటీవలే హరినాథ్‌గౌడ్ మరణించినా... ఆయన కుటుంబ సభ్యులు ఈ ఏడాది చేపమందు పంపిణీ చేయనున్నారు.ఈ చేపప్రసాదాన్ని ఆయుర్వేద మూలికలతోపాటు పాలపిండి, ఇంగువా, బెల్లం, పసుపు మిశ్రమంతో తయారు చేస్తారు. కేవలం బావిలో ఊరిన నీటినే ఇందులో వినియోగిస్తారు. ఈ మిశ్రమాన్ని బతికి ఉన్న కొర్రమీను చేపపిల్లల నోటిలో పెట్టి ఉబ్బసం రోగం ఉన్న వారితో వాటిని నేరుగా మింగిస్తారు. అయితే తొలుత దీన్ని చేపమందుగా ప్రచారం చేసేవారు. దీనిపై ఎన్నో వివాదాలు నడిచాయి. అసలు ఇది మందే కాదని...ఉబ్బసం వ్యాధి తగ్గిస్తుందని చెప్పడానికి ఎలాంటి శాస్త్రీయ కారణాలు లేవని జనవిజ్ఞాన సంస్థ వంటివి ఆందోళనలు నిర్వహించాయి. అయినప్పటికీ బత్తిన కుటుంబం అందించే ఈ చేపమందు కోసం జనం తండోపతండాలుగా తరలివచ్చేవారు. కొన్నిసార్లు తోపులాటలు చోటుచేసుకుని పలువురు మృతిచెందిన ఘటనలు కూడా ఉన్నాయి. వ్యవహారం కోర్టు మెట్లెక్కింది. ఈ మందులో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేకపోవడంతో దీన్ని చేపమందుగా పిలవకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు సూచన మేరకు అప్పటి నుంచి దీన్ని చేపప్రసాదంగా అందజేస్తున్నారు. ఎగ్జిబిషన్ మైదానంలో పంపిణీ చేసే ఈ చేపప్రసాదం కోసం ఏటా వేలాది మంది తరలివస్తుంటారు. అయితే చేపప్రసాదంలో వాడే మిశ్రమాన్ని మాత్రం బత్తిన కుటుంబం ఉచితంగానే అందిస్తున్నా...చేపలను మాత్రం ఎవరికి వారే సొంతంగా తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఎగ్జిబిషన్ మైదానం ఆవరణలోనే ప్రత్యేక స్టాళ్లలో కొర్రమీను చేపపిల్లలను విక్రయిస్తుంటారు. మృగశిరకార్తె నుంచి వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. వర్షాలు పడుతుండటంతో పాటు చల్లగాలులకు ఆస్తమా రోగులు ఇబ్బందిపడుతుంటారు. అందుకే మృగశిరకార్తె ప్రారంభం రోజే ఈ మందు పంపిణీ చేస్తుంటారు

# తెలంగాణ రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రవేశపెట్టొద్దు..
# రేవంత్ రెడ్డికి క్రిశాంక్ బహిరంగ లేఖ



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కల్తీ మద్యం ప్రవేశపెట్టొద్దని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని క్రిశాంక్ పేర్కొన్నారు. ఈ మేరకు బహిరంగ లేఖ విడుదల చేశారు. 21 మే 2024 మంత్రి జూపల్లి కృష్ణారావు ఎలాంటి మద్యం కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా వ్యాపారం చేయడానికి ప్రతిపాదనలు పెట్టలేదని చెప్పి ఎవరన్నా అలాంటి వార్తలు రాస్తే రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేస్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ 27 మే 2024న మంత్రి జూపల్లి కృష్ణారావు అబద్ధాన్ని బహిర్గతం చేస్తూ సోం డిస్టలరీస్ అనే సంస్థకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంపై మీడియా సమావేశం పెట్టిన అనంతరం జూపల్లి కృష్ణారావు నిజాన్ని ఒప్పుకొని సోమ్ డిస్టిలరీస్‌కు అనుమతులు ఇవ్వడం వాస్తవమే. కానీ దానిపై మంత్రికి ఎలాంటి సమాచారం లేదు. అది బేవరేజస్ కార్పొరేషన్ యొక్క సొంత నిర్ణయం అని బాధ్యతరహితంగా పత్రికా ప్రకటన ద్వారా ప్రకటించారు. సోమ్ డిస్టిలరీస్ సంస్థ రాష్ట్ర ఖజానాకు గండికొడుతూ, ప్రభుత్వ సంస్థల వద్ద రుణాలను తీసుకొని ఎగ్గొడుతూ, కల్తీ మద్యం వ్యాపారం చేయడంలో ప్రఖ్యాతిగాంచింది. మీకు ఈ బహిరంగ లేఖలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వారి కల్తీ బీరును ధ్వంసం చేసే చిత్రాన్ని కూడా జతపరిచినాము. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి కల్తీ మద్యం లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడారు. దయచేసి కమిషన్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నకిలీ బీరును తయారు చేసే కంపెనీలకు అనుమతులు ఇచ్చి ఆరోగ్యానికి హానికరమైన కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో అందుబాటులోకి తేవ వద్దని బీఆర్ఎస్ పార్టీ యొక్క మనవి. మా విజ్ఞప్తిని స్వీకరించి సోం డిస్టలరీస్‌కు ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేస్తూ వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడుతారని భావిస్తున్నాం అని క్రిశాంక్ తన లేఖలో పేర్కొన్నారు.

# ఆరు నెలల్లో ఎంత మార్పో

హైదరాబాద్, జూన్ 7: ఆరు నెలలు.. కేవలం ఆరంటే ఆరే నెలల్లో హీరో నుంచి జీరోకి పడిపోయింది బీఆర్ఎస్. అధికారం నుంచి కోలుకోలేని స్థితికి.. ఆఖరికి 20 ఏళ్లలో ఏనాడు లేని అత్యంత అవమానకర పరిస్థితిలోకి.. ఇది భారత రాష్ట్ర సమితి పరిస్థితి. లోకసభ ఫలితాల్లో బీఆర్ఎస్ గెలిచిన లోక్‌సభ సీట్ల సంఖ్య సున్నా. భారత రాష్ట్ర సమితి. ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ. టు బీ ఫ్యాక్ట్.. ఉద్యమం కోసమే పుట్టిన పార్టీ. అంతేకాదు ఆరు నెలల క్రితం వరకు అధికార పార్టీ. 88 అసెంబ్లీ సీట్లు, 9 ఎంపీ సీట్లతో రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా ఏకఛత్రాధిపత్యం చేసింది. కట్ చేస్తే.. ఇప్పుడు 39 అసెంబ్లీ స్థానాలతో ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక ఈ లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అడ్రస్సే మొత్తానికి గల్లంతైంది. ఇది ఆరు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి.2001లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత.. అంటే 20 ఏళ్ల తర్వాత ఇప్పుడా పార్టీ ఫర్ ది ఫస్ట్ టైమ్.. ఆ పార్టీ లోక్‌సభ సీట్ల సంఖ్య జీరోకి పరిమితమైంది. 17 ఎంపీ స్థానాల్లో ఒక్క దాంట్లో కూడా కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది బీఆర్ఎస్. 14 స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు మూడో స్థానానికి పరిమితమైయ్యారు. ఖమ్మం, మహబూబాబాద్‌లో మాత్రమే రెండో స్థానంలో నిలిచారు. ఇక హైదరాబాద్ స్థానంలో అయితే నాలుగో స్థానానికి పరిమితమైంది ఆ పార్టీ.ఇది మాములు ట్రాక్ రికార్డ్ కాదు. ఇంకా దారుణమైన విషయం ఏంటంటే.. బీఆర్ఎస్‌కు పూర్తిస్థాయిలో పట్టున్న మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కూడా.. ఆ పార్టీ థర్డ్ ప్లేస్‌కే పరిమితమైంది. అంటే ఆ పార్టీ క్యాడర్ దాదాపుగా బీజేపీకి షిఫ్ట్ అయినట్టు కనిపిస్తోంది. నాట్ ఓన్లీ మెదక్.. బీజేపీ గెలిచిన ప్రతి సీటులో కూడా బీఆర్ఎస్ థర్డ్ ప్లేస్‌లోనే ఉంది. ఇది నిజంగా ఆ పార్టీకి డేంజర్ బెల్స్ మోగిస్తుందని అర్థం. ఎందుకంటే ఇప్పటికే చేరాల్సిన వారంతా కాంగ్రెస్‌లో చేరారు. ఇక మిగిలిన వారంతా బీజేపీ వైపు చూస్తున్నట్టు కనిపిస్తోంది. ఇది నిజంగా బీఆర్ఎస్ మనుగడనే ప్రశ్నార్థకంలో పడేసే సిట్యూవేషన్.తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీగా ఎదిగి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలని.. మహారాష్ట్ర, ఏపీలో కూడా పార్టీని విస్తరించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించారు. ఎన్డీఏ, ఇండియా కూటమిలకు ధీటుగా థర్డ్ ఫ్రంట్ వస్తుందని.. తమలాంటి ప్రాంతీయ పార్టీలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటంలో కీలక పాత్ర పోషిస్తాయంటూ కేసీఆర్ పదే పదే చెప్పారు. కానీ ఏమైంది.. కేసీఆర్ చెప్పిన మాటలు వట్టి మాటలే అని తేలింది. ఆయన వేసిన వ్యూహాలు పూర్తిగా బెడిసికొట్టాయి. ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించటం పక్కనపెట్టండి. అసలు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో ఖాతా కూడా తెరిచే పరిస్థితి లేనంతగా దిగజారిపోయింది.మరి హీరోగా ఉన్న బీఆర్ఎస్ జీరోగా కావటానికి కారణాలేంటి ? దీనికి ఆన్సర్ అనేకం అని చెప్పవచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి కారణం కాగా.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ పెద్దల్లో తగ్గని అహంకారం. కీలక నేతలంతా పార్టీని వీడటం.. క్షేత్రస్థాయిలో నేతలంగా డీలా పడటం.. కాంగ్రెస్, బీజేపీలు బలమైన పార్టీలుగా ఎదగడం.. ఇలా అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఆఖరికి గులాబీ బాస్ కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగినా ప్రజలు కనీసం కూడా పట్టించుకోలేదు.ఇవేకాదు ఇంకా చాలా తప్పులు చేసింది బీఆర్ఎస్ అధిష్టానం. అభ్యర్థుల ఎంపికలో కూడా చాలా తప్పులు జరిగాయి. లాస్ట్ మినిట్‌లో కొత్త అభ్యర్థులను తెరపైకి తేవటం ఆ పార్టీని కొంప ముంచింది. వారికి క్షేత్రస్థాయిలో ఎలాంటి పట్టు లేదు. పార్టీ సింబల్ చూసి ఓట్లు వేసే పరిస్థితి ఎలాగైనా లేదు. ఇప్పుడు ఆ అభ్యర్థుల వ్యక్తిగత చరిష్మా కూడా ఉపయోగపడలేదు. ఇక కేడర్‌ను కాపాడుకోవడంలో బీఆర్ఎస్ ఫెయిల్ అయ్యింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర, కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావులు వచ్చినప్పుడు రోడ్‌షోలు నిర్వహించడం మినహా.. నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ ఎమ్మెల్యేలు పెద్దగా కష్టపడట్టు కనిపించలేదుఅసలు జనాల్లో బీఆర్ఎస్‌పై వచ్చిన ఆగ్రహం ఇంకా తగ్గలేదు. పార్టీ పెద్దలకు అంటుకున్న అవినీతి మరకలు ఇంకా మరిచిపోలేదు. చుట్టుకుంటున్న కేసులు.. మేడిపండు మేడిగడ్డ.. ఫోన్ ట్యాపింగ్ అరాచకాలు.. ఇలా ప్రజలకు అన్ని గుర్తున్నాయి. దానికి తగ్గట్టే తీర్పు ఇచ్చారు. ఇప్పటికే షెడ్డుకు చేరిన కారును పొరపాటున కూడా మళ్లీ రోడ్డెక్కే పరిస్థితి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.మరో దారుణమైన పరిస్థితి ఏంటంటే.. బీఆర్ఎస్‌లో పేరుకు లీడర్లు కనిపిస్తున్నా.. క్యాడర్ మొత్తం కకావికలమవుతోంది. సో.. ఇక ముందు రాబోయే ఎన్నికల్లో ఇలాంటి పరిస్థితులు రిపీట్ అయ్యే చాన్సెస్ కనిపిస్తున్నాయి. అందుకే ఇప్పటికైనా ఆ పార్టీ పెద్దలు.. ప్రజలను తప్పుదోవపట్టిస్తూ.. ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతూ.. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని మానుకొని.. పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి పెడితే బాగుంటుందన్న సలహాలు పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నాయి. మరి బీఆర్ఎస్ పెద్దలు ఇప్పటికైనా మేలుకుంటారా? లేదా? చూడాలి.

# సగానికి తగ్గిన ఓటు బ్యాంకు

హైదరాబాద్, జూన్ 7 : గత ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 37.35 శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు 16.68 శాతం ఓట్లు మాత్రమ వచ్చాయి. అంటే ఐదు నెలల కాలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓట్లు 21 శాతం పక్క పార్టీలకు వెళ్లిపోయాయి. అందులో కొంత కాంగ్రెస్.. అత్యధికంగా బీజేపీ పొందాయి. అంటే బీఆర్ఎస్ పార్టీ శరవేగంగా కరిగిపోతోంది. ఆ బలాన్ని బీజేపీ అందుకుంటోంది. దీనికి కారణం బీఆర్ఎస్‌కు బలమైన ఓటు బ్యాంక్ లేకపోవమే అనుకోవచ్చు. రాజకీయ పార్టీ బలంగా ఉంది అని చెప్పుకోవాలంటే అందరూ చూసే ఒకే ఒక్క పాయింట్ ఆ పార్టీకి ఎంత ఓటు షేర్ ఉంది అనే. ఈ ఓటు షేర్ అనేది రాజకీయ వ్యవహారిక భాషలో ఓటు బ్యాంక్ అని చెప్పుకోవచ్చు.పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే వారందర్నీ ఓటు బ్యాంక్ అనుకోవచ్చు. ఓటు బ్యాంక్ ఉన్న పార్టీకే విలువ ఉంటుంది. ఈ ఓటు బ్యాంక్ ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో క్రియేట్ చేసుకుంటూ ఉం?యి. కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంసాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే. ప్రస్తుతం దేశంలో అయినా రాష్ట్రాల్లో అయినా రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాల సపోర్టుతోనే. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు కుల బలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని..అయితే ప్రాంత భావనతో అయితే ఏకపక్ష విజయాలు వస్తాయి.. ప్రజలంతా ఓటు బ్యాంక్ అవుతారని అనుకున్నారు. అందుకే ప్రజల్లో నిగూఢంగా ఉన్నా తెలంగాణ వాదాన్ని అందుకున్నారు. ఒడిదుడుకులు అయినా ఆయన ముందుకు సాగారు. విజయంతం అయ్యారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే విజయాస్త్రం. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు..కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమయ్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. రెడ్డి వర్గానికి కేసీఆర్ చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. ఆయన కేబినెట్‌లో ఆరుగురు రెడ్డి మంత్రులు ఉండేవారు. కానీ వారంతా సంప్రదాయకంగా కాంగ్రెస్ మద్దతుదారులు. సెంటిమెంట్ కారణంగా బీఆర్ఎస్‌కు మద్దతిచ్చారు. మళ్లీ కాంగ్రెస్ వైపు వెళ్లిపోయారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచిందేమీ లేదంటే.. వారు ఎంత దూరమయ్యారో అర్థం చేసుకోవచ్చు. చివరికి బీసీల్లోని ప్రధాన సామాజికవర్గాలను కూడా కేసీఆర్ కొన్ని కీలక నిర్ణయాలతో దూరం చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రాంతం తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం బీసీల మద్దతే. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలంగా మల్చుకుంది. పై సామాజికవర్గాలు బలమైన మద్దతుదారుగా ఉండటం వల్లే 2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. రాష్ట్రవిభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో పై సామాజికవర్గాలు బీఆర్ఎస్ కు మద్దతుగా ఉండటంతో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. 2023 ఎన్నికల్లో కేసీయార్ స్వయంకృతం వల్ల మెజారిటి సామాజికవర్గాలు దూరమవ్వటంతో ఫలితం రివర్స్ అయింది. కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునే ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. 17 పార్లమెంటు సీట్లలో ఆరుసీట్లను బీసీలకే కేటాయించారు. అయినా ఓట్లు వేయలేదు. అయితే తెలంగాణ సెంటిమెంట్ ను మళ్లీ పెంచుకుంటే.. ఓటు బ్యాంక్ పెరుగుతుంది. లేకపోతే మాత్రం.. మొదటికే మోసం వస్తుంది. ఉన్న ఓటు బ్యాంక్ మరింత కరిగిపోతుంది. అది బీఆర్ఎస్ పార్టీకి ఉనికి సమస్యను తీసుకు వస్తుంది.

# పడి... లేచిన.. ఆ ముగ్గురు

హైదరాబాద్ , జూన్ 7 : అసెంబ్లీ ఎన్నికలలో బరిలో నిలిచి ఓడిపోయిన ముగ్గురు బీజేపీ లీడర్లు.. పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి పార్లమెంటులో అడుగు పెట్టబోతున్నారు. ఆ ఇద్దరూ నేతలు తమ సిట్టింగ్ స్థానాలు నిలబెట్టుకోగా, మరోకరు కొత్తగా పార్లమెంటులో అడుగుబెట్టబోతున్నారు. కరీంనగర్ ఎంపీగా రెండవసారి భారీ మెజారిటీతో గెలుపొందారు బండిసంజయ్. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా బిజెపి పార్టీ బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు ఆయన. ప్రజాసంగ్రామ యాత్రతో అప్పటి బీఅర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చెయడంలో సక్సెస్ అయ్యారని చెప్పుకోవచ్చు. 2018లో తొలిసారి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన బండిసంజయ్ ఓటమి చెందడంతో తరువాత జరిగిన పార్లమెంటు ఎన్నికలో భారీ మెజారిటితో గెలుపొందారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేసి కార్యకర్తల్లో జోష్ తీసుకువచ్చి బీజెపికి మంచి ఊపు తీసుకువచ్చారు. బండిసంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే హుజురాబాద్, దుబ్బాక బై ఎలక్షన్స్లో బిజెపి ఘన విజయం సాధించింది. 2023 అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సరికి పార్టీ అధ్యక్షుడు నుండి జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో కరీంనగర్ అసెంబ్లీకి పోటి చేసారు. స్టార్ క్యాంపెయినర్?గా రాష్ట్రం అంతా విస్తృత ప్రచారం చేస్తునే పార్టీ అధిష్టానం అదేశాల మేరకు కరీంనగర్ అసెంబ్లీకి పోటి చేసారు. అప్పటి మంత్రి గంగుల కమలాకర్ చేతిలో స్వల్ప మెజారిటీతో ఓటమి చెందినా ఇప్పుడు జరిగిన పార్లమెంటు ఎన్నికలలో రికార్డు మెజారిటీతో గెలిపొందారు. కరీంనగర్ పార్లమెంటు చరిత్రలోనే అత్యధికంగా 2,25,209 మెజారిటీతో గెలుపొందారు.ఇక ఈటెల రాజేందర్ కమలాపూర్ నియోజకవర్గం, హుజురాబాద్ నియోజకవర్గాల నుండి వరుసగా గెలుస్తూ వస్తున్నారు. 2023 నవంబర్?లో జరిగిన శాసనసభ ఎన్నికలలో హుజురాబాద్, గజ్వేల్ రెండు నియోజకవర్గాలలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసారు. రెండు నియోజకవర్గాలలో కూడా నిరాశ ఎదురయింది. కమలాపూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల నుండి వరుసగా ఏడుసార్లు గెలిచారు ఈటెల. కేసీఆర్?ను విభేదించి బిజెపిలో చేరిన ఈటెలని భారీ మెజారిటీతో గెలిపించారు హుజురాబాద్ ఓటర్లు. ఉప ఎన్నికల తరువాత హుజురాబాద్ పట్టించుకోక పోవడంతో పాటుగా బీఅర్ఎస్ అభ్యర్థి సానుభూతి ఏర్పాడటం ఈ రెండూ కలిసి వచ్చాయి. ఈటెల రాజేందర్ గజ్వేల్, హుజురాబాద్?లలో పోటీ చేయడంతో హుజూరాబాద్?లో క్యాంపెయింగ్ సరిగా చేయక పోవడంతో ఓటమి చెందారు. హుజురాబాద్‌లో ఓడినా తన పట్టు నిలుపుకునేందుకు భారతదేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం మల్కాజ్‌గిరి నుండి భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ఆరు నెలల ముందు నుండే మల్కాజ్‌గిరిలో వివిధ కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్న రాజేందర్ ఏకంగా 3,91,475 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.ధర్మపురి అరవింద్ గత పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ నుండి అనూహ్యంగా టికెట్ దక్కించుకుని కేసిఆర్ కూతురు, అప్పటి స్థానిక ఎంపి కవితపై భారీ మెజారిటీతో గెలుపొందారు. పసుపుబోర్డు తీసుకువస్తానని.. లేకుండా తాను రాజీనామా చేస్తానని బాండ్ పేపర్?పై సంతకం చేసి కవిత?పై విజయం సాధించారు. అనుకున్న విధంగానే కేంద్రాన్ని ఒప్పించి పసుపుకి సంబంధించిన స్పైస్ బోర్డుని తీసుకువచ్చారు. అయితే బిజెపి అధిష్టానం కొరుట్ల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అదేశించడంతో కొరుట్ల నుండి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేశారు. కోరుట్ల ఫలితం కలిసి రాకున్నా.. ఇప్పుడు నిజామాబార్ ఎంపిగా రెండవసారి పోటీ చేసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డిపై గెలుపొందారు. రెండవసారి పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారు అర్వింద్. ఈ ముగ్గురు బిజెపి సీనియర్ నేతలు అప్పుడు అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చెందినప్పటికీ.. ఇప్పుడు జరిగిన పార్లమెంటు ఎన్నికలలో భారీ విజయాలు సాధించారు.

# నిలిచిపోయిన మెట్రో ట్రైన్స్

హైదరాబాద్, జూన్ 7: హైదరాబాద్ మెట్రో రైళ్లు మియాపూర్ – ఎల్బీ నగర్ మార్గంలో నిలిచిపోయాయి. సాంకేతిక కారణాలతోనే రెడ్ లైన్‌లో రైళ్లను నిలిపివేసినట్లుగా మెట్రో రైలు లోకో పైలట్లు చెబుతున్నారు. హైదరాబాద్ లో అసలే భారీ వర్షం కురియడంతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో చాలా మంది రోడ్డు మార్గం ద్వారా కాకుండా మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్నారు. ఇంతలో రైళ్ల రాకపోకలు ఆగిపోవడంతో స్టేషన్లు అన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. అటు ఎల్బీ నగర్ మెట్రోలో ఎగ్జిట్ మెషిన్లు కూడా పని చేయడం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. దాంతో ప్రయాణికులు బయటకు వెళ్లలేకపోతున్నారు.అయితే, వెంటనే సమస్యను పరిష్కరించినట్లుగా ఎల్ అండ్ టీ మెట్రో రైలు సంస్థ ప్రకటించింది. ఓ చిన్న లోపం కారణంగా రైళ్లు నిలిచాయని.. ఆ సమస్యను 7 నిమిషాల్లోనే పరిష్కరించామని వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ ద్వారా ఓ ప్రకటన విడుదల చేసింది.చిన్న అంతరాయం వేగంగా పరిష్కరించాం. హైదరాబాద్ మెట్రో రైలు సర్వీసులకు ఈ సాయంత్రం స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఎంజీబీఎస్ వద్ద ట్రాన్స్ కో ఫీడర్ ట్రిప్పింగ్ అవ్వడం వల్ల ఈ సమస్య వచ్చింది. ఈ సమస్యను మా టీం 7 నిమిషాల్లోనే పరిష్కరించింది. మియాపూర్ వద్ద ఉన్న మరొక ఫీడర్‌కు కనెక్ట్ చేశాం. తద్వారా మెట్రో రైలు సర్వీసులు కాసేపట్లో ఇక యథావిధంగా నడుస్తాయి. మీాకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యమే మా మొదటి ప్రాధాన్యత” అని ఎల్ అండ్ టీ మెట్రో రైలు సంస్థ ఎక్స్‌లో ఓ ప్రకటన విడుదల చేసింది.

# మహిళలు-యువతులు మౌనం విడి నిర్భయంగా పోలీసులను సంప్రదించండి..!

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: మహిళలు పని చేసే ప్రదేశాల వద్దకి వెళ్లి అవగాహన కల్పిస్తున్న జిల్లా షీ టీమ్ బృదం..
జిల్లా వ్యాప్తంగా రద్దీగాల షీ టీమ్ సిబ్బంది మఫ్టీలో నిఘా?
మహిళలను వేధిస్తున్న పోకిరీలపై 3 కేసులు,4 పెట్టి కేసులు నమోదు. మహిళలు,బాలికలు,విద్యార్థిలను వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425, లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు.? జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ బృందాల ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మే నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 3 ఎఫ్ఐఆర్ 4 క్ పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సఅప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425. డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

# అడ్డు అదుపు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు

## ప్రభుత్వ ఖజానాకు గండి

## మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తీరుపై విమర్శలు

ఖమ్మం: ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కోట్లాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గోరంత అనుమతి పొంది కొండంత తవ్వకాలు జరుపుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి.
వాయిస్...ఖమ్మం జిల్లా వైరా రిజర్వాయర్లో అక్రమంగా మట్టి మాఫియా కొనసాగుతుంది.చుట్టుపక్కల 15 గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ భూముల పేర నామమాత్రపు అనుమతులు తీసుకొని రాత్రి పగలు తేడా లేకుండా నల్ల మట్టికి బదులు మొరం మట్టిని అక్రమంగా తరలిస్తున్నరు. ఇక కొందరు వ్యాపారులు చెరువు శిఖం భూమిని ఆక్రమించి ఫ్లాట్లుగా మారుస్తూ అమ్ముతున్నారు.
ఈ వైరా రిజర్వాయర్ నుండి రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఫ్లాట్లకు వేలాది ట్రిప్పుల మట్టిని తరలిస్తున్న పట్టించుకునే నాధుడే కరువైపోయారు. పదుల సంఖ్యలో జెసిబిలు వందల సంఖ్యలో ట్రాక్టర్లు నిత్యం వైరా రిజర్వాయర్ నుండి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.ఈ మట్టి మాఫియా వ్యక్తులు చెరువులో పెద్ద గోతులు తవ్వడంతో వానాకాలం చేపల వేట వెళ్లే జాలర్లకు ఎక్కడ లోతుందో తెలియక ప్రమాద బారిన పడే అవకాశం ఉంది విజువల్ వాయిస్... ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మండల కేంద్రంలో వైరా రిజర్వాయర్ నుండి నల్ల మట్టిని మాత్రమే పంట పొలాలకు తరలించేందుకు కొందరు రైతులు నామమాత్రపు అనుమతులు పొందారు. పంట పొలాలకు అవసరమైన మేర మట్టిని తరలించి క్రమంలో ఇదే అదునుగా భావించిన కొందరు నల్ల మట్టికి బదులు గలస,మొరం మట్టి ని ఒక్కో ట్రిప్పుకు సుమారు 600 నుండి 1000 రూపాయల వరకు తరలిస్తూ అమ్ముకుంటున్నారు.ఇలా యదేచ్చగా మట్టి దందా సాగిస్తున్నారు. వైరా రిజర్వాయర్ లో నల్ల మట్టిని వైరా,కొనిజర్ల,తల్లాడ. మండలాలకు చెందిన కొందరు దళారులు జెసిబి.కి 200రూపాయలు ట్రాక్టర్ కు 300 ట్రిప్పుకు డబ్బులు చెల్లిస్తూ అదే మట్టిని సుమారు 1000 రూపాయలకు విక్రయిస్తున్నారు. దీనితో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మరికొందరు ఏకంగా ఒక అడుగు ముందుకేసి చెరువు శిఖం భూమిని సైతం ఆక్రమించి మట్టితో చదును చేసి ప్లాట్లుగా మారుస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదనీ స్థానికులు వాపోతున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపమో లేక మామూళ్ల మత్తులో జోగుతున్నారో లేక మాకెందుకులే అని నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. గతంలో ఇచ్చిన అనుమతులు మొత్తం రద్దు చేస్తున్నట్లు రిజర్వాయర్ నుండి ఎవరు మట్టిని తరలించొద్దంటూ డి ఈ ప్రకటించినా ఆ అధికారి మాటలకు బేఖాతారు చేస్తూ వైరా రిజర్వాయర్ నుండి యదేచ్చుగా మట్టి దందా కొనసాగుతుంది.చర్యలు తీసుకోవలసిన మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వారికి ఎంత మేరకు మామూలు ముట్టాయో తెలిపేందుకు నిదర్శనం అంటున్నారు.మట్టి అక్రమ రవాణా పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు. ఇలాగే చెరువు నుంచి మట్టి తరలిస్తే చెరువులో నీళ్లు నిలువ ఉండకుండా రైతులు బోర్లు ఎండిపోయి పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి అనుమతి లేకుండా చెరువు మట్టి అక్రమ తరలింపుకు అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు

# పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపిన యువకుడు..

## మీరట్ లోని ఓ క్లబ్ లో చోటుచేసుకున్న దారుణ హత్య

## తుపాకీతో పాయింట్ బ్లాంక్ లో కాల్పులు

## అక్కడికక్కడే చనిపోయిన మీరట్ వాసి

పిల్లలతో కలిసి క్లబ్ కు వెళ్లిన ఓ వ్యక్తిని కాల్చి చంపాడో యువకుడు.. బాధితుడి పిల్లల ముందే, చుట్టూ జనం చూస్తుండగానే ఈ దారుణానికి పాల్పడ్డాడు. పాయింట్ బ్లాంక్ లో కాల్పులు జరిపి క్షణాల్లో మాయమయ్యాడు. ఇదంతా అక్కడున్న సీసీకెమెరాలో రికార్డు కాగా ప్రస్తుతం ఈ వీడియో క్లిప్ వైరల్ గా మారింది. ఉత్తరప్రదేశ్ లోని మీరట్ లో జరిగిన ఈ దారుణానికి సంబంధించిన వివరాలు.. మీరట్ కు చెందిన అర్షద్ మంగళవారం సాయంత్రం తన పిల్లలతో కలిసి స్థానికంగా ఉన్న ఓ క్లబ్ కు వెళ్లాడు. ఇద్దరు కూతుళ్లు, ఓ కొడుకుతో స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడుతుంటే చూస్తూ ఓ పక్కన నిలుచున్నాడు. ఇంతలో అక్కడికి వచ్చిన బిలాల్ అనే యువకుడు అర్షద్ తో డబ్బు విషయంలో గొడవ పడ్డాడు. కొన్ని రోజులుగా అర్షద్, బిలాల్ మధ్య డబ్బుకు సంబంధించి గొడవ జరుగుతోంది. ఈ క్రమంలోనే క్లబ్ లో కూడా అదే విషయంపై ఇద్దరి మధ్యా మాటామాటా పెరిగింది. ఇంతలో బిలాల్ గన్ తీసి అర్షద్ పై కాల్పులు జరిపాడు. అతి సమీపంలో నుంచి కాల్పులు జరపడంతో అర్షద్ తలలోకి బుల్లెట్ దిగింది..
దీంతో నిలుచున్న చోటే కుప్పకూలాడు. తండ్రి పడిపోవడంతో పిల్లలు ముగ్గురూ ఏడుస్తూ పరిగెత్తుకొచ్చారు. చుట్టుపక్కల వారి సాయంతో అర్షద్ ను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయాడని వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై క్లబ్ నిర్వాహకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించి కాల్పులు జరిపిన వ్యక్తిని బిలాల్ గా గుర్తించారు. బిలాల్ తో పాటు అర్షద్ పైనా గతంలో పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయని వివరించారు. పారిపోయిన బిలాల్ ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# కంప్లీట్ హోమ్ లోన్'ని ప్రారంభించిన ఎల్ అండ్ టి ఫైనాన్స్

హైదరాబాద్ జూన్ 7: ప్రముఖ రిటైల్ ఫైనాన్షియర్‌లలో ఒకటైన ఎల్అండ్‌టి ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్‌టిఎఫ్), హైదరాబాద్ కస్టమర్‌లు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవడానికి అవసరమైన అన్ని హంగులతో 'ది కంప్లీట్ హోమ్ లోన్'ని ప్రారంభించింది. 'ది కంప్లీట్ హోమ్ లోన్' డిజిటలైజ్డ్ ప్రాసెస్ ద్వారా డెడికేటెడ్ రిలేషన్‌షిప్ మేనేజర్‌తో అందించబడుతుంది మరియు హోమ్ డెకర్ ఫైనాన్స్ ఎంపికతో వస్తుంది.సౌకర్యవంతమైన నివాస స్థలం కోసం అవసరమైన గృహోపకరణాలను కొనుగోలు చేయడంలో సౌలభ్యం మరియు సౌకర్యాన్ని అందించడం హోమ్ డెకర్ ఫైనాన్స్ లక్ష్యం. డిజిటలైజ్డ్ ప్రాసెస్ సాంకేతిక జోక్యంతో లోన్ పొందే ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. మరియు డెడికేటెడ్ రిలేషన్‌షిప్ మేనేజర్ రుణ ప్రక్రియ అంతటా కస్టమర్‌కు సంప్రదింపుల పాయింట్‌గా పనిచేసి, సున్నితమైన మరియు సంతృప్తికరమైన అనుభవాన్ని అందిస్తుంది.ఈ సందర్భంగా ఎల్‌టిఎఫ్‌లో అర్బన్ ఫైనాన్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సంజయ్ గార్యాలీ మాట్లాడుతూ, "హైదరాబాద్ మాకు కీలకమైన మార్కెట్, మరియు 'ది కంప్లీట్ హోమ్ లోన్' ప్రారంభించడం ద్వారా, మేము ప్రధానంగా కొత్త గృహాలను కొనుగోలు చేసేవారిని లక్ష్యంగా చేసుకున్నాము. నిర్మాణంలో ఉన్న మరియు సిద్ధంగా ఉన్న ఆస్తులకు రుణాలు. వినియోగదారుల ప్రవర్తనను అర్థం చేసుకోవడం ద్వారా, కస్టమర్‌లకు సమగ్ర పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో పరిశోధన-ఆధారిత ప్రతిపాదన 'ది కంప్లీట్ హోమ్ లోన్'ను అందించడానికి మేము గర్విస్తున్నాము.

# హత్యాయత్నం కేసులో కిరాయి గుండాల అరెస్టు

సంగారెడ్డి: ప్లాట్ ను కబ్జా చేసి ఆక్రమించుకోవాలని ప్లాట్ యజమాని, కుటుంబ సభ్యులపై దాడి చేసి హత్య చేయాలని ప్రయత్నించిన ముఠా సభ్యులను పటాన్ చెరు పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు.
సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వివరాలను వెల్లడించారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశం లో ఎరుకలి పోచమ్మ కు చెందిన 200 గజాల ప్లాట్ ను నర్సాపూర్ కు చెందిన తిమ్మరెడ్డిగారి విభూషణ్ రెడ్డి, రాళ్లకత్వ గ్రామానికి చెందిన రొయ్యపల్లి గోపాల్ ఇద్దరూ కలిసి ఆ ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో నాగధర లక్ష్మణ్ వద్ద నుండి కొనుగోలు చేసి జాయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారన్నారు. ప్రస్తుతం ప్లాట్ పొజిషన్ లో ఉన్న పోచమ్మను, ఆమె కొడుకును హత్య చేసి ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో హైదరాబాద్ కు చెందిన రౌడీషీటర్ కరణ్ సింగ్ అనే వ్యక్తితో కిరాయి మాట్లాడి గత నెల 31న కరణ్ సింగ్, ప్రతాప్ సింగ్, ఇంకా కొంతమంది కిరాయి రౌడీలతో కలిసి తిమ్మరెడ్డిగారి విభూషణ్ రెడ్డి, రొయ్యపల్లి గోపాల్ లు అట్టి ప్లాటు వద్దకు వచ్చి దాడి చేసి హత్యకు ప్రయత్నించారన్నారు. వారి నుంచి తప్పించుకుని పోచమ్మ, ఆమె కుటుంబీకులు అక్కడి నుండి పారిపోగా ప్లాట్ లోని బోర్ మోటార్ కేసింగ్ పైప్ ను విరగొట్టి, బోర్ మోటార్ లోకి రాళ్ళు సెంట్రింగ్ పైప్ లు వేసి బోర్ వెల్ ను రౌడీ షీటర్లు డ్యామేజి చేశారన్నారు. ఎరుకలి పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పటాన్ చెరు పోలీసులు నిందితులను ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఏఎస్పీ సంజీవరావు వెల్లడించారు. వీరిపై నర్సాపూర్, అల్వాల్ పోలీస్ స్టేషన్లలోనూ కేసులు ఉన్నట్లు తెలిపారు.

# పెద్దల బీసీజీ టీకాతో టీబీ నిర్మూలన

## జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్

జగిత్యాల: పెద్దల బీసీజీ టీకాతో టీబీ వ్యాధి పూర్తి నిర్మూలన సాధ్యమవుతుందని, బిసిజి టీకాపై అధ్యయనానికి రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాలను ఎంపీక చేయగా జగిత్యాల జిల్లా ఎంపికైందని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.బుధవారం స్థానిక మినీ పద్మనాయక కల్యాణ మండపంలో జిల్లాలోని వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఇతర సిబ్బందికి బీసీజి టికా పై అవగాహన, శిక్షణ, అధ్యయనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిబంధన మేరకు గుర్తించిన వారికే బీసీజి టీకా వేయడం జరుగుతుందని ప్రతి మండలంలో ఇంటింటి సర్వే నిర్వహించి బీసీజీ టికా లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు. జిల్లాస్థాయిలో శిక్షణ అనంతరం మండల స్థాయిలో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఉంటాయని ఆయన పేర్కొన్నారు..బీసీజీ టీకా ఉపయోగాలు, నిర్వహణ తదితర అంశాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు డాక్టర్ విష్ణు,ఆదిత్య , అతుల్ నగివే ,ప్రోగ్రాం అధికారులు డా. సమియొద్దీన్,డా.ఆకుల శ్రీనివాస్, డా.ఎమ్. జైపాల్ రెడ్డి, జిల్లాలోని వైద్యాధికారులు,ఎంఎల్ హెచ్పీలు,సూపర్ వైజర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# లెక్కల్లోనే మొక్కలు.?

## - ఏటా రూ.లక్షల వ్యయం

## - హరితహారంలో నాటిన మొక్కలు కనిపించని పరిస్థితి

## - ప్రారంభమైన 10వ విడత హరితహారం

మల్హర్ రావు: పల్లెలను సుందరికరణ చేస్తాం, హరితహారంలో నాటిన మొక్కలతో పచ్చదనం ఒట్టిపట్టేలా చేస్తామన్న ప్రజాప్రతినిధుల, అధికారుల మాటలు ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు.ప్రతి ఏడాది హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలనే లక్ష్యాన్నీ నిర్దేశిస్తూ రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అంతంగానే ఉంటుంది.మండలంలోని తాడిచెర్ల, శాత్రజ్ పల్లి,పెద్దతూ%శీ%డ్ల, మల్లారం, కొయ్యూర్, రుద్రారం, వళ్లెంకుంట, కొండంపేట, ఎడ్లపల్లి తోపాటు అన్ని గ్రామాల్లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలకు ఎలాంటి సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో కొద్దీ కాలానికే అవి కనుమరుగైపోతున్నాయి. అధికారుల కాగితాల లెక్కల్లో వందశాతం లక్ష్యం సాధించామని చెబుతూ బిల్లులు మాత్రం పక్కాగా పెడుతున్నారు.కానీ నాటిన చోట మొక్కలు కనిపించడం లేదు.గతంలో నాటిన చోట మళ్ళీ హరితహారం నిర్వహించారు.కొన్ని గ్రామాల్లో కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో మొక్కలు కనుమరుగైయ్యాయి. తాడిచెర్ల, శాత్రజ్ పల్లి వంటి గ్రామాల్లో కంచెలు ఏర్పాటు చేసిన కంచెలతోపాటు మొక్కలు మాయమవడం గమనార్హం.ఇంకోన్ని చోట్ల ప్లాస్టిక్ కవర్లు తీయకుండానే గుంతల్లో నిర్లక్ష్యంగా నాటడం మరో విశేషం.ఇంకొన్ని గ్రామాల్లో పెరిగిన కాసన్ని మొక్కలు ముగజీవాలు బహిరంగంగా ముడుతున్నాయి. మరికొన్ని మొక్కలు నాటకుండా రోడ్ల ప్రక్కన పడవేసిన పరిస్థితి. మొత్తంగా మండలంలో నాటిన మొక్కలు కనీసం 20 శాతం వృక్షాలుగా మారిన దాఖలాలు లేవు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అధికారుల,పాలకవర్గాల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



అటవీశాఖ ఆధ్వర్యంలో అడవుల్లో నాటిన మొక్కలకు సంరక్షణ చర్యలు చేపట్టడంతో కొంత మేర వృక్షాలుగా మారుతున్నాయి.

**మండలంలో పరిస్థితి ఇలా..**

2021-22, 2022-23 సంవత్సరాల్లో 1లక్ష 80 వేల మొక్కలు ఉపాధిహామీ పథకం ద్వారా నర్సరీల్లో మొక్కలు పెంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, వసతి గృహాల్లో, ఖాళీ స్థలాల్లో ఉపాధిహామీ కూలీలతో వివిధ రకాల మొక్కలు నాటారు.విటి సంరక్షణ చర్యలకు మొక్కల చెట్టు ప్లాస్టిక్ కంచెలు సైతం ఏర్పాటు చేశారు.కానీ ఇపుడు పరిశీలిస్తే కనీసం 10 శాతం మొక్కలతోపాటు కంచెలు కూడా కనిపించడం లేదు.ఉపాది హామీ పథకంలో మొక్కలు నాటడానికి వచ్చిన కూలీలకు సైతం కూలి డబ్బులు ఇవ్వలేదనే విమర్శలున్నాయి. బుధవారం మాత్రం 10వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్నీ ప్రారంభించారు.ఈ 10వ విడత హరితహారంలో మండల వ్యాప్తంగా 92 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా 15 నర్సరీల్లో మొక్కలు పెంచారు.కనీసం ఈ సారైనా నాటిన మొక్కలు సంరక్షణ చర్యలు చేపడతారా.? లేదా గాలికొదిలేస్తారో చూడాలి.

# గాలివాన బీభత్సం ..

## - విరిగిన విద్యుత్ స్తంభాలు

## - అందకారంగా మారిన గ్రామాలు

మల్హర్ రావు: మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల గాలివాన బీభత్సంతో మండలంలోని తాడిచెర్ల, మల్లారం, కొయ్యూర్, పెద్దతూండ్ల గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి,కరెంట్ సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో మండలంలోని పలు గ్రామాలు అందకారంగా మారాయి.మల్లారం, చిన్నతూండీలా గ్రామాల్లో పలు రేకుల ఇండ్లు ధ్వంసమై రేకులు కొట్టుకుపోయాయి. తాడిచెర్ల కొయ్యూర్ ప్రధాన రహదారిపై తాటి,వేప చెట్లు విరిగి పడటంతో రవాణాకు ఆటంకం కలిగింది. కొయ్యూర్, వళ్లెంకుంట, రుద్రారం, తాడిచెర్ల, మల్లారం గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిఏసిఎస్, డిసిఎంఎస్



వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించడానికి పోసిన ధాన్యం కుప్పలు మళ్ళీ తడిసి ముద్దయ్యాయి.దీంతో రైతులకు, ప్రజలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. అకాల గాలివాన బీభత్సంతో ఇండ్లు, పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను,ప్రజలకు ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వాలి: కలెక్టర్

మల్హర్ రావు: ప్రభుత్వ అభివృద్ధి పనులకు,నిర్మాణాలకు ఇసుక తరలింపు అనుమతులు ఇవ్వాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మండల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామ సమీపంలోని మానేరు నది ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబందిత అధికారులతో మాట్లాడుతూ కాటారం మండలంలోని పలు ప్రభుత్వ అభివృద్ధి పనుల రీత్యా ఇసుక రవాణా కోసం విలాసాగర్ గ్రామ సమీపంలోని మానేరు నది నుండి ఇసుక రవాణాకు అవకాశం ఇవ్వాలన్నారు. 5 హెక్టార్ల కు గాను నీటి సామర్థ్యాన్ని పరిశీలించి నివేదికలు అందచేయాలని భూ గర్భ జలవనరుల శాఖ అధికారిని ఆదేశించారు . ఇందుకు గాను మొత్తం 12.5 ఎకరాలకు ఒక బౌండరిని ఏర్పాటు చేయాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా కాంట్రాక్ట్ పనులకు గాని ఇతరత్రా ప్రయివేట్ నిర్మాణాలకు కానీ ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చినా, అక్రమంగా ఇసుక రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నూతన ఇసుక రీచ్ లు ఏర్పాటుకు కావలసిన



అనుమతులు, ఈసి లను సిద్ధం చేసి త్వరితగతిన నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి జయరాజు, భూ గర్భ జలవనరుల అధికారి శ్రీనివాసరావు, కాటారం తహసిల్దార్ నాగరాజు, ఇరిగేషన్ ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పెరిగిన కడుపు కోతలు.. జగిత్యాల జిల్లాలో 87 శాతం సిజేరియన్లే

జగిత్యాల: వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అంచనాల ప్రకారం మానవ జాతికి ముఖ్యంగా మహిళలకు సాధారణ ప్రసవాలే మంచివి. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ ప్రసవాలు అధికంగా ఉండగా, ప్రభుత్వాలు సైతం సాధారణ ప్రసవాలకే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నాయి. అయితే సాధారణ ప్రసవాలకు భిన్నంగా సెక్షన్ల ద్వారా ప్రసవాలు అధికంగా జరుగుతున్న దేశాల్లో భారత దేశం ఒకటి కాగా, అధిక ప్రసవాలు జరుగుతున్న ప్రాంతం తెలంగాణ రాష్ట్రం. ఇక తెలంగాణలో అత్యధికంగా ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు నమోదవుతున్న ప్రాంతంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తల్లిబిడ్డల క్షేమానికి సాధారణ ప్రసవాలే ముఖ్యమని, ఆపరేషన్ల ద్వారా పుట్టే బిడ్డలకు, అలాగే ఆపరేషన్ల వల్ల తల్లులకు శారీరక రుగ్మతలు వస్తున్నాయని గతంలో హూ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్వరాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడిన తొలి ప్రభుత్వం ప్రసవాల కోసం చేస్తున్న ఆపరేషన్ల సంఖ్యను తగ్గించి, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. ఈ దిశగా చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని పలు చర్యలను చేపట్టింది. అమ్మలాలన పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగా ప్రసవం, పుట్టిన బిడ్డకు 12వేల ప్రోత్సాహకం, 13 వస్తువులతో కేసీఆర్ కిట్‌ను ఇచ్చింది. వీటితో పాటు ఆశా వర్కర్లకు లక్ష్యాలను నిర్దేశించి వారి పరిధిలో గర్భిణులను గుర్తించి వారిని ప్రభుత్వ దవాఖానలకు ప్రసవాల కోసం వచ్చేలా చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. అలాగే ప్రైవేట్ నర్సింగ్ హోంలపైన సైతం ఆంక్షలు విధించింది. వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని, విధిలేని పరిస్థితుల్లోనే సెక్షన్లు చేయాలని ఆదేశించింది. నర్సింగ్ హోమ్స్‌ల్లో కనీసం 30 శాతం ప్రసవాలు సాధారణ ప్రసవాలు ఉండాలని ఆదేశించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు ఫలించాయి. ఎనిమిదేళ్ల క్రితం జగిత్యాల జిల్లాగా ఆవిర్భవించిన ఏడాదిలో ప్రసవాల సంఖ్యను పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగిస్తుంది. మొత్తం 7,257 ప్రసవాలు జరుగగా, అందులో 5,123 ప్రసవాలు ప్రైవేట్ దవాఖానల్లోనే నమోదయ్యాయి. కేవలం 2,134 ప్రసవాలు మాత్రమే ప్రభుత్వ దవాఖానల్లో జరిగాయి. అంటే 70 శాతానికిపైగా ప్రైవేట్‌లోనే నమోదయ్యాయి. అందులోనూ సాధారణ ప్రసవాలు ప్రైవేట్‌లో 573 కాగా, 4,550 ఆపరేషన్ల ద్వారానే జరిగాయి.



ఇక ప్రభుత్వ వైద్యశాలల్లో 758 సాధారణ ప్రసవాలు కాగా, 1376 ఆపరేషన్లు అయ్యాయి. అంటే ప్రైవేట్‌లో 88 శాతం మేర ప్రసవాలు ఆపరేషన్ల ద్వారానే జరిగాయి. జగిత్యాల జిల్లాగా ఏర్పడిన తర్వాత ప్రసవాల విషయంలో మార్పు మొదలైంది. కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అప్పుడు తొలి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శరత్, జిల్లా ఉన్నతాధికారుల కృషి ఫలితంగా ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెరగడం మొదలైంది. 2017-18లో జిల్లా వ్యాప్తంగా 15,407 ప్రసవాలు జరిగితే.. ప్రభుత్వ దవాఖానల్లో 9,850 ప్రసవాలు (65 శాతం) నమోదయ్యాయి. 2018-19లో 12,110 ప్రసవాలు కాగా, 7,826 ప్రసవాలు (65 శాతం) గవర్నమెంట్‌లోనే జరిగాయి. 2019-20లో మొత్తం 13,005 ప్రసవాలు జరిగితే, ప్రభుత్వ దవాఖానల్లో 8262 జరిగాయి. 2020-2021లో 12,626 ప్రసవాలు జిల్లాలో జరుగగా, అందులో 6,576 ప్రసవాలు గవర్నమెంట్‌లోనే జరిగాయి. అయితే మహమ్మారి కరోనా టైంలో మాత్రం ప్రభుత్వ దవాఖానల్లో కొంత మేరకు ప్రసవాల సంఖ్య తగ్గిపోయింది. కరోనా అనంతరం ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య కొంత మెరుగైనప్పటికీ, ప్రైవేట్‌లోనూ ప్రసవాల సంఖ్య పెరగడం ఆరంభమైంది. కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ప్రభుత్వ దవాఖానల్లో కొన్నేండ్ల పాటు ప్రసవాలు పెరుగుతూ వచ్చాయి. అయితే కొన్నాళ్లుగా మాత్రం ప్రసవాల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నది. 2022-23 సంవత్సరంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 శాతం ప్రసవాలు నమోదు కాగా, ప్రైవేట్ ఆసుపత్రుల్లో 48 శాతం ప్రసవాలు నమోదయ్యాయి. అయితే 2023 డిసెంబర్ నుంచి కాంగ్రెస్ సర్కార్ వచ్చినప్పటి నుంచి మళ్లీ ప్రైవేట్ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య, ఆపరేషన్ల సంఖ్య క్రమంగా పెరిగిపోతూ వస్తున్నది. గతేడాది డిసెంబర్‌లో ప్రభుత్వ దవాఖానల్లో 586 ప్రసవాలు కాగా, ప్రైవేట్‌లో 592 నమోదు అయ్యాయి. ఇక ఈ యేడాది జనవరి నుంచి మరింత పడిపోతున్నాయి. జనవరిలో ప్రభుత్వ దవాఖానల్లో 505 ప్రసవాలు నమోదు కాగా, ప్రైవేట్‌లో 513 జరిగాయి. ఫిబ్రవరిలో ప్రభుత్వ దవాఖానల్లో 412, ప్రైవేట్‌లో 439, మార్చిలో ప్రభుత్వ దవాఖానల్లో 424, ప్రైవేట్‌లో 452 ప్రసవాలు జరిగాయి. ఇక ఏప్రిల్‌లో ప్రభుత్వ దవాఖానల్లో 504 ప్రసవాలు నమోదు కాగా, ప్రైవేట్‌లో 595 నమోదయ్యాయి. మొత్తంగా డిసెంబర్ 2023 నుంచి ఏప్రిల్ వరకు ప్రభు త్వ దవాఖానల్లో 2431 ప్రసవాలు (48శాతం)జరుగగా, ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌ల్లో 2,591 ప్రసవాలు(52శాతం) నమోదయ్యాయి. ప్రైవేట్‌లో ప్రసవాల్లో 87 శాతం కడుపుకోతల ద్వారానే జరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. జిల్లా ఏర్పడిన తర్వాత రెండు మూడేండ్ల పాటు ప్రైవేట్ దవాఖానలు అధికారుల భయానికి సాధారణ ప్రసవాల వైపు మొగ్గు చూపగా, తర్వాత కాలంలో మళ్లీ కడుపు కోతల వైపే మళ్లారు. ఇక కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మరింతగా పెరిగిపోయింది. గతేదాది డిసెంబర్, ఈ యేడాది ఏప్రిల్ వరకు ప్రైవేట్‌లో 1999 ప్రసవాలు జరుగగా, అందులో కేవలం 293 ప్రసవాలు మాత్రమే సాధారణ ప్రసవాలు కాగా, మిగిలిన ప్రసవాలన్నీ కడుపుకోతల ద్వారానే జరుగుతుండడంపై వైద్యరంగ నిపుణులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రైవేట్ దవాఖానల్లో జరిగే అనవసర కడుపుకోతలపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

## కుక్కల దాడిలో ఆరేళ్ల బాలుడు మృతి..



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మియాపూర్ లో విషాదం చోటు చేసుకుంది. కుక్కల దాడిలో ఆరేళ్ల బాలుడు మృతి చెందాడు. మియాపూర్ లో భిక్షాటన చేస్తున్న కుటుంబానికి చెందిన బాలుడు సాత్విక్.. ఆడుకునేందుకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. ఈ క్రమంలో జూన్ 5వ తేదీ బుధవారం ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుడి మృతదేహాన్ని స్థానికులు గర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. బాలుడి ఒంటి మీద కుక్కలు దాడి చేసిన కాట్లు ఉన్నట్లు తెలిపారు. డంపింగ్ యార్డు కావడంతో కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం బాలుడి మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## డ్రగ్స్ ప్రభావంతో యువకుడి ఆత్మహత్యాయత్నం

హైదరాబాద్: బోరబండలో ఓ యువకుడు డ్రగ్స్ మత్తులో ఆత్మహత్యకు పాల్పడుతున్న వీడియో వెలుగులోకి వచ్చింది. ఆందోళన కలిగించే విజువల్స్‌లో యువకులు బ్లేడ్ మరియు కత్తిని ఉపయోగించి వారి చేతి మరియు మెడపై గాయాలు చేయడం, ఫలితంగా తీవ్ర రక్తస్రావం అవుతున్నట్లు చూపిస్తుంది. ఈ సంఘటనతో స్థానిక పౌరులు ఆందోళనకు గురవుతున్నారు, బోరబండ పోలీసులు సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు స్వీయ-హానిని ఎదుర్కోవడానికి మద్దతు మరియు వనరులను పెంచాలని సంఘం పిలుపునిస్తోంది.

## ఆదాయం పెంచుకొనే దిశగా అడుగులు

హైదరాబాద్: తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతోంది. అటు పాలన. ఇటు పథకాల అమలు లో దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే.. సీఎం రేవంత్ రెడ్డి మరో కొత్త నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నిర్ణయంతో రియల్ ఎస్టేట్ కు మంచి ఊపు రావడమేగాక రాష్ట్ర ఆదాయం కూడా భారీగా పెరగనుంది. భాగ్యనగరంలో భారీగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో సొంతింటి కలలను సాకారం చేసుకునే దిశగా మధ్యతరగతి వర్గం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి వర్గాల అవసరాలకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ సంస్థలు ఆకర్షణీయ మరియు అందుబాటు ధరలతో వారికి చేరువవుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే నగరంలో భారీ నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకునేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవంతుల అనుమతుల కోసం నిర్మాణదారులు క్యూ కడుతు?నారు. రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలతో హెచ్‌ఎండీఏ కూడా తమ ఆదాయ వనరులపై నజర్ పెట్టింది. కొన్ని కీలక ప్రాజెక్టులను చేపట్టనుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి..వచ్చీ రాగానే సంక్షేమ పథకాలు, గ్యారెంటీలపై దృష్టి పెట్టింది. ఈలోగా ఎన్నికల కోడ్ రానే వచ్చింది. ఇక ఫలితాల తర్వాత ఎన్నికల కోడ్ ఎత్తేవేస్తారు. అందుకే కాంగ్రెస్ సర్కార్ తగిన ఆదాయ వనరులపై దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుత పరిస్థితిలో ఆదాయాన్ని పెంచుకునే వనరుగా హెచ్ ఎండీఏ సంస్థ కనిపిస్తోంది. ఈ సంస్థ ద్వారా భారీగా నిధులను సేకరించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. అందుకే గత కొంత కాలంగా నిలిపివేసిన భూ మార్పిడులను మళ్లీ తెరపైకి తీసుకొస్తే ఎలా ఉంటుందన్న విషయంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. గతంలో జరిగిన అవినీతికి కారకులైన వారిపై చర్యలు తీసుకుని నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న దరఖాస్తులకు అనుమతులు ఇస్తే సంస్థకు భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారుమాస్టర్ ప్లాన్ లో భాగంగా 111 జీఓ ఎత్తివేయడంతో సీఎల్‌యూ కోసం హెచ్ ఎండీఏ కు భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. సీఎల్‌యూ అంటే ఒక జోన్ నుంచి మరో జోన్ లోకి మార్పు చేయాలంటే సీఎల్‌యూ తప్పనిసరిగా ఉండాలి. వాటిని పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికే అనుమతులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే హెచ్‌ఎండీఏ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నట్టు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అనుమతులు ఇచ్చే విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కూడా అధికారులు నిర్ణయించారు. హెచ్‌ఎండీఏ మాస్టర్‌ప్లాన్‌లో 12 జోన్లు ఉన్నాయి. 111 జీఓ ప్రాంతాల్లోని 84 గ్రామాలను ఏ జోన్‌లోకి తీసుకోలేదు. ఈ భూములన్నీ ఆంక్షల మధ్య బయో కన్జర్వేషన్ జోన్‌లోనే ఉన్నాయి. అయితే వీటికి నాలా కన్వర్షన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించే అవకాశం ఉండడంతో .. సీఎల్‌యూ కింద రెసిడెన్షియల్, కమర్షియల్ ఇలా కోరుకున్న జోన్‌లకు మార్పు చేయాలని పలువురు యజమానులు అప్పట్లో హెచ్‌ఎండీఏకు దరఖాస్తు చేసుకున్నారు. ఇవే కాకుండా మరికొన్ని ప్రాంతాల్లోనూ కన్జర్వేషన్ జోన్ నుంచి రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్లకు మార్చాలని కొన్ని దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించాలని అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. అయితే ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతనే ఈ విషయంలో హెచ్‌ఎండీఏ అధికారులు ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

## ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పార్లమెంట్ ఎన్నికల ఫలితాల పై సమీక్ష సమావేశం నిర్వహించిన కృష్ణారావు



కోరుట్ల, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత నెల 13న జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడగా కోరుట్ల సెగ్మెంట్ ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.. పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల మండల స్థాయి కార్యకర్తలు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో పోటీ చేసిన ధర్మపురి అరవింద్ ఆ ఎన్నికలలో తాను డబ్బులు పంపిణీ చేయక ఓడిపోయానని ఎన్నికల అనంతరం ప్రకటించారని మరి ఈరోజు ఎన్ని డబ్బులు పంపిణీ చేసి గెలిచారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.. కోరుట్ల శాసనసభ్యుడు ఆరు మాసాల కింద ఎన్నికై ఈరోజు నియోజకవర్గంలో తన పార్టీని మూడవ స్థానానికి దిగజార్చుకున్నాడని బిజెపితో బీఆర్ఎస్ పార్టీ కుదుర్చుకున్న చీకటి ఒప్పందంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బిజెపికి ఓట్లు వేయించి ధర్మపురి అరవింద్ గెలుపుకు కారణమయ్యారని అన్నారు.. జీవన్ రెడ్డి లాంటి మంచి నాయకుడు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైతే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తాము భావించామని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని మునుముందు మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని కార్యకర్తలు ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎండి.వసీమ్,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కేడీసీసీ మాజీ డైరెక్టర్ నాగనూరి గంగాధర్ గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రామచంద్ర రావు, మాజీ సర్పంచులు నరసయ్య , రమేష్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదిక్, మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి, ధనని లక్ష్మణ్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఇక ఇందిర వన ప్రభ...

మెదక్: ప్రతిఏటా తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హరితహారాన్ని తీసుకొచ్చింది. అటవీ, పర్యావరణ శాఖలు చేపడుతున్న హరితహారం పేరును కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర వనప్రభగా మార్చనున్నట్లు సమాచారం. ప్రతి వర్షాకాలం నుండే మొక్కలు నాటే కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సర్కారు హయాంలో మొదలుపెట్టారు. పదేళ్లు ఇది హరితహారంగానే కొనసాగింది. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హరితహారం పేరుని మార్చాలని భావించారు. ఈ క్రమంలోనే దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరును కలుపుతూ ఇందిర వనప్రభగా వచ్చేటట్టుగా ఈ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కాగా 2004-14 మధ్యన ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది.అప్పట్లో దీనికి వన యజ్ఞం అని పేరు పెట్టారు. తాజా నిర్ణయంతో హరితహారం ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ తదితర ఉన్నతాధికారుల హోదాకు ముందు ఇందిర వనప్రభ పేరును చేర్చనున్నారు. వర్షాకాలంలో ఈ కార్యక్రమం కింద మొక్కలు నాటి సంరక్షించడం, నర్సరీలను ఏర్పాటు చేయడం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి తదితరాలను చేపట్టనున్నారు. రహదారులకు ఇరువైపులా, ఖాళీ స్థలాల్లో నీడనిచ్చే మొక్కలను పెంచనున్నారు. కోతులు, ఇతర పక్షుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఇంటి ఆవరణలో పండ్లనిచ్చే మొక్కలు నాటడం, వాటిని పెంచడంపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడతారు. విద్యార్థులకు పచ్చదనం ప్రాధాన్యం వివరించనున్నారు. ఇవన్నీ ఇప్పటివరకు తెలంగాణకు హరితహారం పేరుతో జరిగాయి.ఇకపై ఇందిర వనప్రభ కింద కొనసాగనున్నాయి. కలప, పండ్లనిచ్చే మొక్కలు, ప్లాంటేషన్ నమూనాలకు ఏర్పాటు చేసిన బోర్డులు మారనున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం పెంపునకు సేకరిస్తున్న హరిత నిధి, ఇకపై ఇందిర వనప్రభ నిధి కానుంది. ప్రజలు, ఉద్యోగుల ద్వారా విరాళాల రూపంలో వస్తున్న ఈ నిధులను జిల్లాకు ఒకటి చొప్పున సెంట్రల్ నర్సరీల ఏర్పాటు, ఎవెన్యూ ప్లాంటేషన్ కోసం మొక్కల పెంపకం, అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో పనులు, దశాబ్ది సంపద వనాల పేరుతో సాగునీటి శాఖ పరిధిలో ఉన్న మిగులు భూమిలో వనాల పెంపకానికి ఖర్చు చేస్తున్నారు. ప్రతి రూపాయికి పక్కా లెక్క, జవాబుదారీతనంతో పనులు నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించారు. కేటాయింపులు, ఖర్చు వివరాలను ఆన్‌లైన్‌లో ప్రజలకు అందుబాటులోకి తేవాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి

## ఇంట్లోకి దూసుకు వెళ్లిన లారీ

వికారాబాద్: వికారాబాద్ జిల్లా పరిగి మండలం గడసింగాపూర్ నేషనల్ హైవే 163 రోడ్డుపక్కన ఉన్న కిరణాపు షాపును ఢీకొని షాపు వెనకాల ఉన్న ఇల్లులోకి దూసుకెళ్లిన ఐరన్ పైపుల లోడ్ తో వెళ్తున్న ట్రక్కు లారీ .లారీ ఢీకొనడంతో పూర్తిగా దెబ్బతిని ధ్వంసం అయిన కిరణం షాపు.తెల్లవారుజామున 5 గంటలకు ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి కొడంగల్ వైపు వెళ్తున్న లారీ గడిసింగాపూర్ గ్రామంలో రోడ్డుపై ఉన్న ఓ కిరాణాపు డబ్బును లారీని అదుపు చేయలేక డ్రైవర్ నిద్ర మబ్బులో ఉండటంతో ఈ ఘటన చోటు చేసుకుంది. లారీ బీభత్సానికి సూచించిన విషయాన్ని తెలుసుకొని ఘడిసింగాపూర్ గ్రామానికి వెళ్ళారు పోలీసులు.కిరణం షాప్ మరో ఇంటిని డికొట్టి ఇంటిలోకి దూసుకెళ్లిన లారీని జెసిబి సహాయంతో బయటకు తీశారు పరిగి పోలీసులు.ప్రమాదం సమయంలో షాపులో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని కిరణం షాపును ఢీకొన్న సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తి ఆ శబ్దానికి లేచి బయటకు వెళ్లడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డట్లు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మతపరమయిన పొలరైజేషన్ తో బీజేపీకి తగ్గిన ఓట్లు

### కొండా విశ్వేశ్వర్ రెడ్డి



చేవెళ్ల: కేంద్రం లో ఎవరు ఉంటే మంచిదో ప్రజలు ఆలోచన చేసి మోదీ ని గెలిపించారు. మోదీ వేవ్ చేవెళ్ల లో వచ్చింది.. అందుకే ఇంత మెజారిటీ వచ్చిందని ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే బారీగా ఓటు శాతం పెరిగింది. శేరిలింగంపల్లి లో భారీగా మెజారిటీ వచ్చింది. చదువుకున్న వారు కూడా బయటకు వచ్చి ఓటేశారు. బస్తీ లలో సైతం బీజేపీ కి లీడ్ వచ్చింది. ఎన్నికల్లో పోలీసులు అసలైన తెలంగాణ పోలీసులు లాగా పనిచేశారు. బీఆర్ఎస్ కు ఓటేసిన వారే కాదు కాంగ్రెస్ కు ఓటేసిన వారు కూడా బీజేపీ కి ఓటేశారు. రఘునందన్ రావు గెలవడం సంతోషం గా ఉంది. డబ్బు, మద్యం అక్కడ పనిచేయలేదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి పరిధి లో పది సీట్లు వస్తాయి. మునిసిపాలిటీ లలో భారీ మెజారిటీలు మాకు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుచుకుంటాం. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదు. జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి కూడా ఇప్పుడు లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిదులు వచ్చేలా నా వంతు కృషి చేస్తా. మైనారిటీల మెదడులో విషం నింపింది కాంగ్రెస్ పార్టీ . బీజేపీ వస్తే అధికారం లోకి వస్తే సెకండ్ క్లాస్ సిటిజన్ గా చూస్తారని ప్రచారం చేసింది. బీజేపీ ఒక మతనికి కాకుండా దేశం లో అన్ని వర్గాల కోసం పనిచేస్తుంది. కొలిషన్ ప్రభుత్వం ఏర్పాటు చేసినా గత రెండు టేర్మ్ లలో ఎలా పనిచేశామో అలాగే పనిచేస్తాం. పాలసీలలో ఎలాంటి మార్పులు రావు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేలా కృషి చేస్తా. బీజాపూర్ హైవే పనులు పూర్తి చేసేలా కృషి చేస్తా. ఎంపీ లాడ్స్ అన్నీ గ్రామాలకు అందేలా చేస్తాను. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ప్రతిపక్ష పార్టీలు చేతులు ఎత్తేశారు. కాంగ్రెస్ పార్టీ కి గతం లో డిపాజిట్లు కూడా రాలేదు. కాంగ్రెస్ కు కూడా బీఆర్ఎస్ ఓట్లు వెళ్లాయి. కాంగ్రెస్ కు వేసిన ఓట్లు కూడా మాకు వచ్చాయి. మతపరమైన పోలరైజేషన్ తోనే దేశం లో బీజేపీ కీ సీట్లు తగ్గాయి. కేంద్ర మంత్రి అయితే నేను ప్రజలకు దూరం అవుతానని అన్నారు. పార్టీ ఏ పదవి ఇచ్చినా పనిచేసేందుకు సిద్ధం గా ఉన్నా. కేంద్ర మంత్రి గా అయితే దేశాభివృద్ధి కి నా వద్ద కొన్ని ఆలోచనలు ఉన్నాయి. వాటిని అమలు చేసేందుకు అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత పరిస్థితి చక్కబడుతుంది.. అంతా కలిసి పనిచేస్తాం. 111జీవో స్థానం లో సస్టేయినబుల్ డెవలప్ మెంట్ జరగాలి. గత ప్రభుత్వం తెచ్చిన జీవో 69 మరింత ఇబ్బంది కరంగా ఉంది. 7వేల వార్డు సభ్యుల నియామకం పై దృష్టి సారించాం. సర్పంచుల గెలుపు కోసం కూడా కృషి చేస్తున్నాం. ఎంఎస్ఎంఈ లతోనే అధిక ఉద్యోగాలు వస్తాయి. బయోగ్యాస్ ఉత్పత్తి పైనా దృష్టి సారించాలని అన్నారు.

# ముంబైలో పుట్టి.. అమెరికాకు ఆడుతూ.. పాకిస్థాన్‌కు షాకిచ్చాడు

డల్లాస్: టీ20 వరల్డ్‌కప్‌లో గురువారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అమెరికా జట్టు అద్భుత విక్టరీ కొట్టింది. సూపర్ ఓవర్ వరకు వెళ్లిన ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు అనూహ్యమైన షాక్ తగిలింది.

సూపర్ ఓవర్‌లో అమెరికా బౌలర్ సౌరభ్ నేత్రావల్కర్ వేసిన బౌలింగ్ పాకిస్థాన్‌ను ఇరకాటంలో పడేసింది. సూపర్ ఓవర్‌లో 19 రన్స్ అవసరం కాగా, నేత్రావల్కర్ తన బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లను అడ్డుకున్నారు. కేవలం 13 రన్స్ మాత్రమే ఇచ్చాడతను. చాలా కూల్‌గా.. అద్భుతంగా బౌలింగ్ చేశాడు.

నేత్రావల్కర్ ఒకప్పుడు ఇండియన్ జెర్సీలో ఆడాడు. 1991, అక్టోబర్ 16వ తేదీన ముంబైలో పుట్టిన అతను 2010 అండర్-19 వరల్డ్‌కప్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించాడు. కానీ ఆ తర్వాత ఇండియాలో అతను తన ట్యాలెంట్‌తో మరింత ముందుకు వెళ్లలేకపోయాడు. లెఫ్ట్ ఆర్మ్ బౌలింగ్ వేసే అతను .. ఎటువంటి పిచ్‌పైనా అయినా పేస్, బౌన్స్‌ను రాబట్టగలడు. అండర్-19 క్రికెటర్ అయిన నేత్రావల్కర్.. 2015లో అమెరికాకు వెళ్లాడు. 9 ఏళ్లుగా అక్కడే స్థిరపడ్డాడు. అమెరికాలో క్రికెట్ కెరీర్‌ను స్టార్ట్ చేశాడు. గతంలో అతను ముంబై రంజీ జట్టు తరపున ఆడాడు కూడా. కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్గత్, సందీప్ శర్మతోనూ కలిసి ఆడాడు.

కేవలం క్రికెటర్ మాత్రమే కాదు, నేత్రావల్కర్ మంచి ఇంజినీర్ కూడా.



స్పోర్ట్స్‌తో పాటు ప్రొఫెషన్‌ను అతను బ్యాలెన్స్ చేస్తూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నాడు. ఒరాకిల్ సంస్థలో సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా చేస్తున్నాడు. ఆ సంస్థకు కోడింగ్ చేస్తూ .. తనలో ఉన్న క్రికెట్ పట్ల ఇష్టాన్ని కూడా కొనసాగిస్తున్నాడు. అయితే టీ20 వరల్డ్‌కప్‌లో కీలక దశలో అతను రాణించిన తీరు అందర్నీ అట్రాక్ట్ చేసింది.

2010లో అండర్19 జట్టుకు ఆడినప్పుడు వరల్డ్‌కప్ టోర్నీలో యువ బాబర్ నేతృత్వంలోని పాక్ జట్టు చేతిలో ఇండియా ఓడిపోయింది. అప్పుడు ఇండియాకు ఆడిన నేత్రావల్కర్ ఇప్పుడు 14 ఏళ్ల తర్వాత పాక్‌ను ఓడించడంలో కీలక పాత్ర పోషించాడు. అమెరికా క్రికెట్ జట్టులో ఇప్పుడు అతను కీలక సభ్యుడు అయ్యాడు.

# అమెరికా అదుర్స్.. సూపర్ ఓవర్‌లో పాక్‌పై సంచలన విజయం

**- సూపర్ ఓవర్‌లో పాక్‌పై అద్భుత విజయం**

**- టీ20 ప్రపంచకప్ టోర్నీ**

డల్లాస్: ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌లో ఆతిథ్య అమెరికా అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. టైటిల్ ఫేవరేట్లలో ఒకటైన పాకిస్థాన్‌పై అమెరికా సంచలన విజయంతో కదంతొక్కింది. గురువారం ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరు(సూపర్ ఓవర్)లో యూఎస్‌ఏ చారిత్రక విజయం సాధించింది. మహమ్మద్ ఆమిర్ వేసిన సూపర్ ఓవర్‌లో అమెరికా ఒక వికెట్ కోల్పోయి 18 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పాక్ వికెట్ కోల్పోయి 13 పరుగులకు పరిమితమైంది. టీ20ల్లో పాకిస్థాన్‌పై యూఎస్‌ఏకు ఇది తొలి విజయం కావడం విశేషం. అంతకుముందు టాస్ కోల్పోయిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులకే పరిమితమైంది.

ఆ జట్టు బ్యాటర్లలో సారథి బాబర్ ఆజమ్ (44), షాదాబ్ ఖాన్ (40) ఫర్వాలేదనిపించగా ఆఖర్లో షహీన్ షా అఫ్రిది (23 నాటౌట్) మెరుపులతో పాక్ ఆ మాత్రం స్కోరైనా చేసింది. రిజ్వాన్(9), ఉస్మాన్‌ఖాన్(3) ఫకర్ జమాన్(11), అజమ్‌ఖాన్(0) ఘోరంగా విఫలమయ్యారు. అమెరికా బౌలర్లు సమిష్టిగా రాణించి బాబర్ సేనను కట్టడి చేశారు. నొస్తుష్ కెంజిగె (3/30), నేత్రవల్కర్ (2/18) అద్భుత బౌలింగ్‌తో పటిష్టమైన పాక్ బ్యాటింగ్ ఆర్డర్ విఫలమైంది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన అమెరికా 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సరిగ్గా 159 పరుగులు



చేసింది. ఓపెనర్ మెనాక్ పటేల్(50), అరోన్ జోన్స్(36 నాటౌట్), అండ్రిస్ గౌస్(35) రాణించారు. అమిర్, నసీమ్‌షా, రవూఫ్ ఒక్కో వికెట్ తీశారు. మోనాక్ పటేల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

సంక్షిప్త స్కోర్లు:

పాకిస్థాన్: 20 ఓవర్లలో 159/7 (బాబర్ 44, షాదాబ్ 40, కెంజిగె 3/30, నేత్రవల్కర్ 2/18).

అమెరికా: 20 ఓవర్లలో 159/3 (మోనాక్ పటేల్ 50, జోన్స్ 36 నాటౌట్, అమిర్ 1/25, నసీమ్ 1/26)

సూపర్ ఓవర్ స్కోర్లు

అమెరికా: 18/1

పాకిస్థాన్: 13/1

# అమెరికాలో క్రికెట్ ఇంత ఫాస్ట్‌గా ఎదగడానికి కారణం? 10 ఏళ్లలో మరో ఆస్ట్రేలియాగా..?

ప్రతిష్టాత్మక టీ20 వరల్డ్ కప్ వేదికపై పాకిస్థాన్ లాంటి మాజీ ఛాంపియన్ టీమ్‌ను.. ప్రపంచ క్రికెట్‌లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న పసికూన జట్టు అమెరికా ఓడించింది. ఈ విజయాన్ని చాలా మంది ఒక సంచలనంగా, గాలివాటు విజయంగా, లేక పాకిస్థాన్ చేతకానితనంగా భావించవచ్చు. కానీ, ఇది ఏదో లక్‌లో వచ్చిన విజయం అయితే కాదు.. దీని వెనుక అమెరికా పడుతున్న కష్టం, వాళ్ల ప్లానింగ్, డెడికేషన్ ఎంతో ఉంది. కొన్నేళ్లుగా వారి కష్టానికి దక్కిన ఫలితమే ఈ అపూర్వ విజయం. ఒక్క లీగ్ మ్యాచ్ విజయంతో అమెరికా టీమ్ ఎక్కడికో వెళ్లిపోదు కానీ.. భవిష్యత్తులో ప్రపంచ క్రికెట్‌ను శాసించే స్థాయికి చేరుకుంటుందని మాత్రం అనిపిస్తోంది. అన్ని రంగాల్లో ముందుండే అమెరికా.. రానున్న కాలంలో క్రికెట్ రారాజుగా ఎదిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. అయితే.. నిన్నటి మొన్నటి వరకు క్రికెట్ పేరు కూడా పెద్దగా వినిపించని అమెరికాలో ఈ రేంజ్‌లో క్రికెట్ ఎలా డెవలప్ అయింది? ఇంత ఫాస్ట్‌గా పాకిస్థాన్‌ను ఓడించగల టీమ్‌ను అమెరికా ఎలా తయారు చేయగలిగింది? ఇలాంటి ఆసక్తికర విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

క్రికెట్ ఇంగ్లండ్‌లో పుట్టిన ఆటగా అందరికి తెలుసు. బ్రిటీషర్లు పాలించిన అన్ని దేశాల్లో ఈ ఆట వ్యాప్తి చెందింది. అందులో భాగంగానే.. ఇండియా, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ఇలా అన్ని దేశాల్లో ఈ ఆట బాగా అభివృద్ధి చెందింది. కామన్వెల్త్ కంట్రీల్లో క్రికెట్ అత్యంత ఆదరణ పొందిన ఆటగా గుర్తింపు పొందింది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ ఆదరణ పొందుతున్న రెండో అతి పెద్ద క్రీడగా క్రికెట్ ఉంది. కానీ, అమెరికా, బ్రెజిల్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ ఇలా చాలా దేశాల్లో క్రికెట్‌కు పెద్దగా ఆదరణ లేదు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌కు దక్కుతున్న ఆదరణ దృష్ట్యా.. క్రికెట్ ఆడని దేశాల్లో కూడా క్రికెట్‌ను డెవలప్ చేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తోంది. ఆ ప్రయత్నాల్లో భాగంగానే అమెరికాలో క్రికెట్‌ను అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేసింది. క్రికెట్ అభివృద్ధి కోసం చాలా నాన్ క్రికెటింగ్ దేశాల్లో ఐసీసీ కృషి చేసినా.. అమెరికాలోనే ఇంత ఫాస్ట్‌గా క్రికెట్ అభివృద్ధి చెందడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి. అందులో అతి ముఖ్యమైనది వలస జీవులను ఆదరించడం. అమెరికాలో అనేక దేశాలకు చెందిన వారు అక్కడికి వచ్చి స్థిరపడుతూ ఉంటారు. అందులో మరీ ముఖ్యంగా ఉపఖండం నుంచి అంటే.. ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక నుంచి ఎక్కువగా ఉంటారు. అమెరికాలో ఎక్కడ చూసినా ఇండియన్స్ కనిపిస్తుంటారు. ఇండియన్స్‌కు క్రికెట్ అంటే ఒక మతం. సో.. అమెరికాలో క్రికెట్ అభివృద్ధి వెనుక ఇండియన్స్ ప్రధాన కారణంగా ఉన్నారు. డొమెస్టిక్ లెవెల్ నుంచి క్రికెట్‌ను అభివృద్ధి చేయడానికి అమెరికన్ క్రికెట్ ఎంటర్‌ప్రైజెస్(ఏస్) మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీని నిర్వహించాలని ప్రణాళిక వేసింది. 2018లో దీనికి బీజం పడింది. అంతకంటే ముందు 'యూఎస్‌ఏ క్రికెట్ అసోసియేషన్' పేరుతో క్రికెట్ నిర్వహణ కోసం ఒక బోర్డు ఉన్నా.. అది ఎక్కువ కాలం మనుగడ సాగించలేదు. దాని స్థానంలో 'యూఎస్‌ఏ క్రికెట్' ప్రస్తుతం అమెరికాలో క్రికెట్ బోర్డుగా ఉంది. ఏస్ భాగస్వామ్యంలో మైనర్, మేజర్ క్రికెట్





లీగ్స్‌లో అమెరికాలో టీ20 క్రికెట్‌ను బలోపేతం చేసింది యూఎస్‌ఏ క్రికెట్ బోర్డు. 2023లో నిర్వహించిన ఎమ్ఎల్‌సీ(మేజర్ లీగ్ క్రికెట్) టీ20 టోర్నీ సక్సెస్ వారి ఐదేళ్ల కష్టానికి ఫలితం. అయితే.. అమెరికా వద్ద చాలా డబ్బు ఉంది, ఎన్ని టోర్నీలు కావాలంటే అన్ని టోర్నీలు నిర్వహించగల సామర్థ్యం ఉంది. కానీ.. ఏదైన రంగంలో ఎదగాలంటే వాళ్లు ఫస్ట్ రూట్స్‌ను పట్టుకుంటారు. ఇప్పుడు క్రికెట్ విషయంలోనూ అదే చేస్తున్నారు. తమ దేశంలో క్రికెట్‌ను అభివృద్ధి చేయడంలో భాగంగా.. అమెరికా జట్టు అంటే కేవలం అమెరికన్స్ మాత్రమే ఉండాలనే పిచ్చి ఆలోచనను వాళ్లు చేయలేదు. అలాగే క్రికెట్ వ్యవహారాల్లో అక్కడి ప్రభుత్వం జోక్యం ఉండదు. ఏ నిర్ణయమైనా.. 'యూఎస్‌ఏ క్రికెట్' చాలా స్వతంత్రగా తీసుకుంటుంది. దేశంలోని యువత క్రికెట్ వైపు అడుగులు వేయాలంటే.. వారిలోనూ క్రికెట్ నైపుణ్యాలు పెరగాలంటే.. ఆల్రెడీ క్రికెట్‌ను పిచ్చిగా ప్రేమించే ఇండియన్స్ సాయం కూడా తీసుకుంది. అమెరికాలో స్థిరపడిన ఏ దేశ మూలాలు ఉన్నా.. టాలెంట్ ఉంటే దేశవాళి టీమ్స్‌లో అలాగే జాతీయ జట్టులో చోటు కల్పించింది.

ఇప్పుడు అమెరికా టీమ్‌లో వేరే దేశాల మూలాలు ఉన్న ప్లేయర్లు ఉండొచ్చు.. కానీ, భవిష్యత్తులో అమెరికన్ల హవా ఆ టీమ్‌లో కచ్చితంగా కనిపిస్తుంది. ఆటను అమెరికన్ల జీవితంలోకి జొప్పించడానికి.. సక్సెస్‌ఫుల్ ప్లేయర్లు.. న్యూజిలాండ్‌కు చెందిన కోరీ అండ్రసన్ లాంటి ఆటగాళ్లను జాతీయ జట్టులోకి తీసుకుంది. అమెరికా తీసుకున్న ఇలాంటి బ్రాడ్ మైండెడ్ ఆలోచనలతోనే ఇప్పుడు పాకిస్థాన్‌పై అమెరికా జట్టు టీ20 వరల్డ్ కప్‌లో విజయం సాధించింది.

ఈ విజయం.. అమెరికన్లను సైతం క్రికెట్ వైపు చూసేలా చేసింది. తమ దేశం వరల్డ్ కప్ వేదికపై ఓ మాజీ ఛాంపియన్‌ను ఓడించిందా? అనే ఆశ్చర్యం, ఆనందం ఇప్పుడు అమెరికన్లలో కలిగింది. అదే రేపటి అమెరికన్ల తరం క్రికెట్‌లోకి అడుగులు వేసేందుకు దోహదం చేయనుంది. క్రికెట్‌నే నేర్చుకోవడానికి ఏ దేశానికి చెందిన ఆటగాడినైనా టీమ్‌లోకి తీసుకోవడం, దేశవాళి క్రికెట్ కోసం, అలాడే పాపులారిటీ కోసం మేజర్ లీగ్ క్రికెట్‌ను నిర్వహించడం, క్రికెట్ వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం లేకపోవడం.. ఇలా ఈ మూడు వ్యూహాలతో ఏ రంగంలో అయినా చాలా వరకు నంబర్ వన్‌గా ఉండే అమెరికా.. క్రికెట్‌ను డెవలప్ చేసే క్రమంలో తీసుకున్న నిర్ణయాలు, అవలంభించన విధానాలే వారి సక్సెస్‌కు కారణం అవుతున్నాయి. మరి ఈ విషయంలో మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# ఓడిపోతున్నా సిగ్గనిపించడం లేదా.. వరుస సున్నాలు చూడుతున్న అతన్ని ఎందుకు తీసుకుంటున్నారు?

క్రికెట్ అంటేనే ఫిట్ నెస్ తో కూడుకున్న గేమ్. ఆటగాళ్లకు ఫిట్ నెస్ ఉంటేనే అందులో రాణించగలరు. అందుకే క్రికెట్ ను జెంటిల్మెన్ గేమ్ అంటారు.. క్రికెట్ ఆడే ఆటగాళ్లు మైదానంలో చిరుత పులులగా పరిగెత్తాల్సి ఉంటుంది. వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉంటుంది. వైవిధ్యమైన బంతులు వేయాల్సి ఉంటుంది. అప్పుడే అటు ఆడే ఆటగాళ్లకు.. ఇటు చూసే ప్రేక్షకులకు క్రికెట్లో అసలు మజా లభిస్తుంది. కానీ ఇందులో ఆటగాళ్లు ఫిట్ నెస్ కోల్పోతే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ముఖ్యంగా శరీరాకృతి విషయంలో ఆటగాళ్లు దృష్టి సారించకపోతే పరువు పోగొట్టుకోవాల్సి ఉంటుంది. పాకిస్తాన్ జట్టులో ఓ ఆటగాడు ప్రస్తుతం ఇలానే ఇబ్బంది పడుతున్నాడు. విపరీతమైన శరీరాకృతి, ఫిట్ నెస్ లేక తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. పాకిస్తాన్ జట్టులో ఆజామ్ ఖాన్ అనే ఆటగాడు ఉన్నాడు. ఇతడు కీపర్ గా ఆ జట్టుకు సేవలందిస్తున్నాడు.. అయితే ఆజామ్ ఖాన్ భారీ కాయుడు. సరిగా పరిగెత్తలేడు. ఇటీవల పాకిస్తాన్ జట్టు ఇంగ్లాండ్ జట్టుతో నాలుగు టి20 మ్యాచ్ ల సిరీస్ ఆడింది. ఇందులో రెండు మ్యాచ్లు వర్షం వల్ల తుడిచిపెట్టుకుపోయాయి. మిగతా మ్యాచ్లలో పాకిస్తాన్ ఓడిపోయింది. ముఖ్యంగా చివరి మ్యాచ్లో పాకిస్తాన్ కీపర్ ఆజామ్ ఖాన్ పేలవమైన కీపింగ్ వల్ల ఇంగ్లాండ్ క్రికెటర్లకు జీవదానాలు లభించాయి. అంతేకాదు అతని బ్యాటింగ్ లోనూ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. మెరుగ్గా బ్యాటింగ్ చేయాల్సిన చోట సున్నా పరుగులకే ఔటై నిరాశపరిచాడు. ఇంగ్లాండ్ సిరీస్ లోనే దారుణమైన ఆట తీరు ప్రదర్శించి విమర్శలు ఎదుర్కొన్న ఆజామ్ ఖాన్ ను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు %%20 వరల్డ్ కప్ ఎంపిక చేసింది. అయితే ఈ టోర్నీ లోనూ అతడు అదే ఆట తీరు ప్రదర్శిస్తున్నాడు.




గురువారం రాత్రి అమెరికా జట్టుతో జరిగిన మ్యాచ్లో 0 పరుగులకే వెనుతిరిగాడు.. వాస్తవానికి అతడు గనుక కుదురుకొని ఉంటే పాకిస్తాన్ మరింత మెరుగైన స్కోర్ సాధించేది. అమెరికాపై విజయం సాధించేందుకు ఆస్కారం లభించేది. కానీ అతడు గోల్డెన్ డక్ గా వెను తిరగడంతో పాకిస్తాన్ స్కోరు 159 పరుగుల వద్ద ఆగిపోయింది. ఆజామ్ ఖాన్ సున్నా పరుగులకే అవుట్ కావడంతో సోషల్ మీడియాలో ట్రోలర్స్ రెచ్చిపోతున్నారు. ఇలాంటి ఆటగాడికి అవకాశం ఇస్తే.. పాకిస్తాన్ జట్టు ఎలా గెలుస్తుందని గెలిచేస్తున్నారు. గతంలో పాకిస్తాన్ జట్టుకు కెప్టెన్ గ ఉన్న ఇంజమాముల్ హక్ ఇలానే భారీ శరీరాకృతితో ఉండేవాడు.. కానీ అద్భుతంగా బ్యాటింగ్ చేసేవాడు.. ఆజామ్ ఖాన్ మాత్రం అలా చేయలేకపోతున్నాడు. వరుసగా సున్నాలు చుడుతున్న అతడిని ఎందుకు ఎంపిక చేస్తున్నారు, మీకు కొంచెం కూడా సిగ్గు అనిపించడం లేదా అంటూ పాకిస్తాన్ క్రికెట్ మేనేజ్మెంట్ పై ఆ జట్టు అభిమానులు మండిపడుతున్నారు.

# గిల్‌ను ఘోరంగా అవమానించిన హార్దిక్..

ఈ ఏడాది జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ హార్దిక్ పాండ్యా ను ఒక ఆట ఆడుకున్న సంగతి తెలిసిందే. హార్దిక్ పాండ్యాను కెప్టెన్ గా ప్రకటించడంతో అతడిని విపరీతంగా ట్రోల్ చేశారు.

ఇక టోర్నీలో కెప్టెన్ గా.. బౌలర్ గా.. బ్యాటర్ గా హార్దిక్ పాండ్యా దారుణంగా విఫలం అయ్యాడు. దాంతో అతడిపై క్రికెట్ అభిమానులకు మరింత కోపం పెరిగింది. అయితే అనంతరం భార్యతో విడాకులు.. భరణంగా 70 శాతం ఆస్తులు ఇచ్చుకోవాలి అని రావడంతో హార్దిక్ పై సానుభూతి కలిగింది. ఇక టి20 ప్రపంచకప్ ప్రాక్టీస్ మ్యాచ్ లో బ్యాట్ తో రాణించాడు. ఇక ఐర్లాండ్ తో జరిగిన ఆరంభ మ్యాచ్ లో 3 వికెట్లతో మెరిశాడు. దాంతో హార్దిక్ పాండ్యాను అభిమానులు ఆకాశానికి ఎత్తారు. అయితే తాజాగా శుబ్ మన్ గిల్ విషయంలో హార్దిక్ పాండ్యా ప్రవర్తన అభిమానులకు కోపం తెప్పించేలా చేస్తున్నాయి. టి20 ప్రపంచకప్ లో భాగంగా జరిగిన ఒక మ్యాచ్ లో బౌండరీ లైన్ దగ్గర ఉన్న హార్దిక్ పాండ్యాకు గిల్ నీటిని అందిస్తాడు. నీరు తాగిన తర్వాత బాటిల్ ను గిల్ కు ఇవ్వకుండా కింద పడేస్తాడు. అనంతరం వేలు చూపిస్తూ ఏదో అంటాడు. దాంతో హార్దిక్ పై టీమిండియా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుభ్ మన్ గిల్ స్టార్ ఓపెనర్ అని.. అలాంటి ప్లేయర్ కు నువ్వు ఇచ్చే మర్యాద అంతేనా




అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఒక్క వీడియోతో మరోసారి హార్దిక్ పాండ్యా విలన్ గా మారిపోయాడు. అంత కండకావరం పనికి రాదంటూ కామెంట్స్ చేస్తున్నారు. చిల్లర యవ్వారాలు మానాలంటూ కామెంట్స్ తో బుద్ధి చెబుతున్నారు. ఇక ఈ ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ లో కూడా రోహిత్ శర్మ విషయంలో కూడా హార్దిక్ పాండ్యా దురుసగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే. రాబోయే రోజుల్లో హార్దిక్ పాండ్యా ఇలానే ప్రవర్తిస్తే అతడికి అభిమానుల నుంచే తీవ్రమైన వ్యతిరేఖత ఉండే అవకాశం ఉంటుంది.

# మ్యాచ్‌కు భారీ అడ్డంకి!

క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. టీ20 ప్రపంచకప్ 2024లో భాగంగా భారత్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య ఆదివారం(జూన్ 9) జరగాల్సిన హైఓల్టేజ్ మ్యాచ్‌పై నీలి నీడలు కమ్ముకున్నాయి. న్యూయార్క్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. AccuWeather వివరాల ప్రకారం భారత్-పాక్ మ్యాచ్ జరిగే న్యూయార్క్‌లో ఉదయం 51 శాతం వర్షం వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సాయంత్రం వరకు వర్షం కొనసాగే అవకాశం ఉందని, ఆ తర్వాత నెమ్మదిగా తగ్గనుందని సమాచారం. అయితే మ్యాచ్ పూర్తి చేయడానికి అంపైర్లకు చాలా సమయం ఉండనుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమైనా.. అమెరికాలో ఈ మ్యాచ్ డే గేమ్‌గా జరగనుంది. కాబట్టి వర్షం ఆగే వరకు వేచి చూసి మ్యాచ్‌ను నిర్వహించడానికి ఆస్కారం ఉంది. ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకం. ఇక అమెరికా చేతిలో ఓడిన పాకిస్థాన్‌కు భారత్‌తో పోరు అగ్ని పరీక్షనే. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే పాకిస్థాన్ టోర్నీలో ముందడుగు వేయగలదు. భారత్‌తో మ్యాచ్ జరగకుండా వర్షంతో రద్దయితే పాకిస్థాన్ సూపర్-8 అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. కెనడా, ఐర్లాండ్‌తో గెలిచినా పాక్ ఖాతాలో 5 పాయింట్సే ఉంటాయి. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇప్పటికే ఐర్లాండ్‌పై భారీ విజయం సాధించిన టీమిండియా.. పాక్‌తో మ్యాచ్ రద్దయినా కెనడా, అమెరికా జట్లను ఓడిస్తే సూపర్-8కు అర్హత సాధిస్తోంది. పాక్, కెనడాపై గెలిచిన అమెరికా.. ఐర్లాండ్‌ను ఓడిస్తే 6 పాయింట్స్‌తో సూపర్8 రేసులో నిలుస్తోంది. గత టీ20 ప్రపంచకప్ 2022లోనూ పాకిస్థాన్.. జింబాబ్వే చేతిలో ఓడి బౌన్స్ బ్యాక్ అయ్యింది. అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరి ఇంగ్లండ్ చేతిలో ఖంగుతిన్నది. భారత్ తమ లీగ్ మ్యాచ్‌లను పాకిస్థాన్‌తో ఆదివారం, అమెరికాతో జూన్ 12, కెనడాతో జూన్ 15న ఆడనుంది. లీగ్ స్టేజీల్లో నాలుగు గ్రూప్‌ల్లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధించనున్నాయి. సూపర్-8లో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్లో తలపడున్నాయి. జూన్ 29న వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్ టౌన్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగనుంది.

# ఏంటి భయ్యా కుస్తీ పోటీలనుకున్నావా? డకౌట్ అయ్యి అభిమానితో గొడవకు దిగిన పాక్ ప్లేయర్.

టీ20 ప్రపంచకప్‌లో ఫేవరేట్ గా బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు తొలి మ్యాచ్‌లోనే షాక్ తగిలింది. క్రికెట్ ప్రపంచంలో పసి కూనగా పేరున్న ఆతిథ్య జట్టు అమెరికా చేతిలో దాయాది జట్టు దారుణంగా ఓడిపోయింది. సూపర్ 8కి అర్హత సాధించాలని కలలు కంటున్న పాకిస్థాన్ కు ఈ ఓటమి భారీ షాక్ ఇచ్చింది. మరోవైపు పసికూన చేతిలో పరాజయం పాలు కావడంతో పాక్ క్రికెటర్లపై అభిమానులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కాగా ఈమ్యాచ్ లో పాక్ ఓటమికి పాకిస్తాన్ బ్యాటర్లే ప్రధాన కారణమంటున్నారు క్రికెట్ విశ్లేషకులు. కెప్టెన్ బాబర్ అజమ్, వైస్ కెప్టెన్ షదాబ్ ఖాన్ మినహా మిగతా బ్యాటర్లంతా అమెరికాతో మ్యాచులో దారుణంగా విఫలం అయ్యారు. ముఖ్యంగా పాకిస్థాన్ హల్క్, ఫినిషర్‌గా ఉన్న ఆజమ్ ఖాన్ అయితే అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో మరీ దారుణంగా గోల్డెన్ డక్ అయ్యాడు. అంతకుముందు ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు టీ20ల సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో కూడా ఆజమ్ ఖాన్ డకౌట్ అయ్యాడు. దీంతో సోషల్ మీడియాలో ఆజమ్ ఖాన్ భారీగా ట్రోలింగ్ నడుస్తోంది. ఇప్పుడు ఎంతో కీలకమైన టీ20 వరల్డ్ కప్‌లోనూ



అదే పేలవమైన ఫామ్ న కొనసాగించాడు ఆజామ్. వికెట్లు కోల్పోయి జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు క్రీజుల్లోకి వచ్చిన ఆజమ్ ఖాన్ ఎదుర్కొన్న తొలి బంతికే అవుటయ్యాడు. దీంతో అతనిపై పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు అతనిపై దుమ్మెత్తి పోస్తున్నారు.

కాగా మ్యాచ్‌లో ఆజమ్ ఖాన్ అవుటై.. పెవిలియన్‌కు వెళ్తున్న క్రమంలో కూడా కొందరు పాక్ క్రికెట్ అభిమానులు ఆజమ్ ఖాన్‌ను ట్రోల్ చేశారు. 'మోటా హాతీ'(లావు ఏనుగు) అంటూ బాడీ షేమింగ్ కామెంట్స్ చేశారు. దీంతో ఆజమ్ ఖాన్ కు కోపం కట్టలు తెచ్చుకుంది. తనను కామెంట్ చేసిన అభిమానితో అక్కడే గొడవకు దిగాడు. ఈ సీన్ తో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా ఒక జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఒక క్రికెటర్ పై ఇలాంటి చెత్త కామెంట్లు చేయడం తగదని క్రికెట్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో ఆజమ్ ఖాన్‌పై కూడా ట్రోలింగ్ జరుగుతుంది. తన తండ్రి మొయిన్ ఖాన్ మాజీ క్రికెటర్ కాబట్టి అతనిని పాక్ టీమ్‌లో చేర్చు కున్నాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. అభిమానులతో గొడవ పడకుండా ఆటపై దృష్టి సారించాలంటూ హితవు పలుకుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**